18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

సోమవారం | 17 మార్చి 2025 | పేజీలు 13


## యాడికి వస్తున్నా..

**1100 ఎకరాల భూమి ఉన్న లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు జోలి పట్టాల్సి వస్తోంది...**

**స్వామివారి భూముల అన్యాక్రాంతం పై జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం**

**అందరి లెక్కలు సరి చేస్తా... యాడికి ని అభివృద్ధిలో ముందు వరసలో నిలుపుతా...**

**వచ్చే సంవత్సరం బ్రహ్మోత్సవాలు స్వామివారి సొంత డబ్బుతో జరిపిస్తా..**

**నారా లోకేష్ తాడిపత్రి మున్సిపాలిటీ గురించి చెప్పడం సంతోషంగా ఉంది..**

**తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**



అనంతపురం మేజర్ న్యూస్ : యాడికి లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేసిన యాడికి ప్రజలకు, యువకులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ముఖ్యంగా యువత వివిధ క్రీడా విభాగాల్లో రాణించిన తీరును ఆయన అభినందించారు. అయితే యాడికిలో జరుగుతున్న కొన్ని సంఘటనల గురించి జెసి ప్రభాకర్ రెడ్డి తనదైన శైలిలో అగ్రహం వ్యక్తం చేశారు. 1100 ఎకరాల భూమి ఉన్న లక్ష్మీ చెన్నకేశవ స్వామి తన బ్రహ్మోత్సవాలను జరుపుకునేందుకు జోలి పట్టాల్సి రావడం బాధగా ఉంది. ఎన్ని ఎకరాలు అన్యాకరాంతం కావడం.. స్వామివారి హుండీ ఆదాయాన్ని దోచేశారు మరికొద్ది రోజుల్లో పోతే స్వామిని

మిగతా 3లో

## ధర్మవరంలో ఎందుకిలా జరుగుతోంది 02

### 650-2 సర్వే నెంబర్లో భూ దోపిడీ దారులకు వత్తాసు

**అక్రమార్కులకు అధికార పార్టీ అండదండలు**

ధర్మవరం పట్టణంలో అత్యంత ఖరీదైన ప్రాంతం. సెంటు 30 నుంచి రూ.60 లక్షల ధర పలుకుతోంది. అదే 650 - 2 సర్వే నంబరు గల రెండు ఎకరాల భూమి. ఈ భూమిని 15 సంవత్సరాల క్రితం ప్లంబర్స్ కు ప్రభుత్వం కేటాయించింది. సదరు భూమి మాది అంటూ కొందరు వ్యక్తులు కోర్టుకు వెళ్లడంతో పెండింగ్లో పడుతూ వచ్చింది. 2022 భూమి యజమానులు ప్లంబర్స్ కలిసి రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని కోర్టు పేర్కొన్నట్లు తెలుస్తోంది. వాటిని ఆసరాగా తీసుకున్న ప్లంబర్స్ లోని యూనియన్ నాయకులు ఆ భూమిని కాజేయాలని పక్కా ప్రణాళిక రచించినట్లు తెలుస్తోంది.

ధర్మవరం మేజర్ న్యూస్



- కోట్లు విలువ చేసే భూమంతా ముగ్గురికే ధారాధత్తం
- అర్హులైన పేద ప్లంబర్స్‌కు సహాయ నిరాకరణ..
- అవినీతి అక్రమాలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నా..
- అక్రమాలపై విచారణకు అధికారులు మీనమేషాలు

కూటమి నాయకులు వెనకేసుకుని రావడం వెనుక మతలం బెంటో?



## మహిళా సాధికారతే సీఎం చంద్రబాబు ధ్యేయం

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

పెనుకొండ మేజర్ న్యూస్: మహిళా సాధికారతే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమని, మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత , జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో జాబిలి మాసపత్రిక 12 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం సత్యసాయి జిల్లా రచయిత సంఘం ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో రాణించిన మహిళలకు మహిళా శిరోమణి పురస్కారాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి పాల్గొన్న

మిగతా 2లో



## నేడు నరసింహుని మోహిని అవతారం

కదిరి, మేజర్ న్యూస్ : ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో సోమవారం రాత్రి నారసింహుడు మోహిని రూపంలో తిరుమాడ వీధుల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం తిరు వీధుల్లో మంట పోత్సవం నిర్వహిస్తారు. రాత్రి 9 గంటలకు ప్రత్యేక పూలతో స్వామి వారిని విశేషంగా అలంకరించి మోహిని అవతారంలో తిరు వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. కార్యక్రమానికి పట్టణానికి చెందిన కోట వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ ఉభయదారులు గా వ్యవహరిస్తారు. బ్రహ్మోత్సవాలలో కళ్యాణోత్సవం, బ్రహ్మ గరుడసేవ, మోహిని ఉత్సవం, బ్రహ్మరథోత్సవం ప్రధాన మైనవి కాబట్టి సోమవారం రాత్రి నిర్వహించనున్న మోహిని ఉత్సవానికి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుంది. పట్టణంలోని శ్రీవారి కాపులు నివాస గృహాల వద్దకు ఊరేగింపుగా స్వామి వారిని అర్చకులు తీసుకెళ్తారు. సోమవారం రాత్రి ప్రారంభమయ్యే మోహిని ఉత్సవం మంగళవారం కూడా కొనసాగనుంది.


## శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం

కదిరి పట్టణము - శ్రీ సత్యసాయి జిల్లా ఫోన్ నెం: 08494 - 221066, 221366





2025 సం॥ శ్రీ వారి బ్రహ్మరథోత్సవమునకు ఆహ్వానము

20-03-2025 (గురువారము) ఉ॥ 8:00గం॥ల నుండి ప్రారంభమగును

శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మరథోత్సవము(తేరు)

20-03-2025 (గురువారము) ఉ॥08గం॥ల నుండి ప్రారంభమగును

యావన్మంది భక్తాదులు శ్రీవారి బ్రహ్మరథోత్సవమునకు (తేరు) విచ్చేసి,వీక్షించి తరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుచున్నాము.

| తేది | వారం | ఉత్సవములు |
|---|---|---|
| 17-03-2025 | సోమవారం | మోహిని ఉత్సవము |
| 18-03-2025 | మంగళవారం | ప్రజా గరుడోత్సవము |
| 19-03-2025 | బుధవారం | గజ వాహనం |
| 20-03-2025 | గురువారం | బ్రహ్మ రథోత్సవం (తేరు) |
| 21-03-2025 | శుక్రవారం | అశ్వ వాహనం |
| 22-03-2025 | శనివారం | తీర్థ వాది |
| 23-03-2025 | ఆదివారం | పుష్ప యాగోత్సవం |



గౌ॥శ్రీ॥కందికుంట వెంకట ప్రసాద్ గారు

కదిరి శాసన సభ్యులు





శ్రీ.వెండి దండి శ్రీనివాస రెడ్డి

ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణ అధికారి



## ఘనంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

### పాల్గొన్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

**కనేకల్లు, మేజర్ న్యూ స్ :** కనేకల్ మండల పరిధిలోని కనేకల్ క్రాస్ లో నూతనంగా నిర్మించిన శ్రీ పంచ ముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వోజా రోహణ ప్రతిష్ట, కలశ ప్రతిష్ట కార్యక్రమం, గణపతి హెూమం, రుద్రోహం, ప్రదోష పూజలు కలశ స్థాపన మరియు విగ్రహాలకు అభిషేకం, హెూమం, మంగళ హారతులు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణతో ఆలయ కమిటీ వారు ధ్వోజరోహణ ప్రతిష్ట మరియు శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మున్నగు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం ఎమ్మెల్యే విప్ కాల్వ శ్రీనివాసులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. కనేకల్ క్రాస్ నందు ఎన్నో సంవత్సరాలుగా ఎంతో కష్టంగా అతి సుందరంగా పెద్ద పెద్ద బండ రాళ్లతో నిర్మించిన ఈ పంచముఖ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఎట్టకేలకు ఈ ఆదివారం ప్రారంభం కావడంతో కనేకల్ క్రాస్ నందు పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు, కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, శ్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ రవికుమార్, మాల్యం విజయ్ కుమార్ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## వేడుకగా ఎస్ఐ వివాహం

### హజరైనా పలువురు ఎమ్మెల్యేలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి సబ్ఇన్స్ పెక్టర్ సురేష్ వివాహం ఆధివారం వేడుకగా జరిగింది. గుత్తి పట్టణంలోని తాడిపత్రి రోడ్డు నందు స్పందన పంక్షన్ హాల్లో జరిగిన గుత్తి ఎస్ఐ సురేష్, వర్షలత వివాహనాకి ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని వదువరులను అశీర్వదించారు. గుంతకల్లు డియస్పి శ్రీనివాసులు, గుత్తి సిఐ వెంకటేశ్వర్లు, కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కే.యి శ్యామ్ బాబు, గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్, సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, మాజీ ఎమ్మెల్యే కొట్రికే మధుసూదన్ గుప్తా, మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి కూతురు నైరుతి రెడ్డి, టిడిపి జిల్లా అద్యుక్షుడు వెంకటశివుడు యాదవ్, పవన్ గౌడ్ తో పాటు పలువురు ఆధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు విచ్చేశారు. వాహానికి విచ్చేసిన వారికి టీడీపీ సీనియర్ నాయకుడు తుగ్గలి నాగేంద్ర స్వాగతం పలికారు. అనంతరం వధువరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## చికిత్స కన్నా.. నివారణ మిన్న

### గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఉపసంచాలకులు డా జి వెంకటేష్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జాతీయ వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉరవకొండ పసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ జి వెంకటేష్, బెలుగుప్ప మండల పరిధిలోని కాలువ పల్లి గ్రామం నందు జరుగుచున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. నాలుగు నెలల మొదలుకొని 8 నెలల వయసు కలిగినటువంటి ఆడ దూడలకు బ్రూస్ సెల్లో సిస్ టీ కాలు వేసి, మిగిలిన పశువులన్నిటికీ గాలుకుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయాలని సిబ్బందికి సూచించారు. ఆదివారం కాలువపల్లిలో 220 పశువులకు గుర్తింపు నంబర్ చెవిపోగులు వేసి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని, ఉపసంచాలకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక సహాయకులు రవితేజ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ఎందుకిలా జరుగుతోంది

▸▸ మొదటి పేజీ తరువాయి

ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ గొడుగు పట్టడం ఆ యూనియన్‌లోని ముగ్గురకు రివాజుగా మారింది. కోర్టు సూచన తర్వాత అప్పుడు అధికార వైసిపిని ఆశ్రయించి తమ అనుకున్న దోపిడీకి మార్గం సుగమం చేసుకున్నట్లు తెలుస్తోంది. మీరు మేము కలసి దోచేసుకుందాం అనే మార్గంలో వెళ్లినట్లు తెలుస్తోంది. అనుకున్నదే తడవు కోట్లాది రూపాయల విలువచేసే భూమినంత నొక్కేసి కాజేయాలని తీర్మానించుకున్నట్లుంది. ప్లంబెర్స్ యూనియన్ ముసుగులో అటు వైసిపి ఇటు యూనియన్ లోని ముగ్గురు వ్యక్తులు కలసి అన్నంత పని చేశారు. తమకు ఎవరు అడ్డు రాకుండా వైసిపి అండతో ప్రశ్నించే వారి గొంతులు నొక్కేశారు. ఇక వారికి ఎవరూ ఎదురు చెప్పకపోవడంతో తోటి ప్లంబర్స్‌ను సైతం పక్కన పెట్టేసి ఆ భూమిని ఎవరికి కావాల్సినంత స్థలాన్ని వారు కాజేశారు. యజమానులు సైతం అధికారం మాటున బెదిరించి వారిని దారిలోకి తెచ్చుకున్నారు. దీంతో వైసిపి నాయకులతోపాటు ప్లంబర్స్ లోని ముగ్గురు యూనియన్ నాయకులు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు నింపాదిగా కాజేశారు.

### అవినీతి అక్రమాలకు అధికార పార్టీ అండదండలు...

కొందరు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులకు అధికార పార్టీ అండదండలు ఇవ్వడం పట్ల పట్టణవాసులు నివ్వెర పోయే పరిస్థితి ఏర్పడుతోంది. అక్రమార్కులను కట్టడి చేసి న్యాయం పక్షాన నిలబడాల్సిన అధికార పార్టీ నాయకులు వారికి అండగా నిలవడం పలువురిని విస్మయానికి గురిచేస్తోంది. దీంతో 15 సంవత్సరాలుగా కోర్టుకు వెళ్లి పోరాటం చేసిన అసలైన అర్హులకు తీవ్ర అన్యాయం జరిగే పరిస్థితి ఏర్పడింది. ఒక్కో నాయకుడు బినామీ పేర్లతో 10 నుంచి 12 ప్లాట్లు సొంతం చేసుకున్న అడిగే నాథుడే కరువయ్యారు. యూనియన్ ముసుగులో యూనియన్ పేరు చెప్పుకొని రాజు, సురేష్, లతీఫ్ లు 30 పైగా పట్టాలు దోచుకున్నారని పలువురు ప్లంబర్ ఆరోపిస్తున్నారు. మీరు దోచుకున్న విలువ రూ.30 కోట్ల పైగా ఉంటుందని ఆ భూమిని కాజేస్తుంటే అధికార పార్టీ నాయకులు భరోసా ఇవ్వడం ఎంతవరకు సబబని పలువురు ప్రశ్నిస్తున్నారు.



### వైసీపీకి లోపాయి కారి సహకారం...

వైసిపి తో దూరంగా ఉండాలని వారికి ఎటువంటి సహకారం అందించవద్దని సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా ప్రతినిధులకు నాయకులకు చెబుతున్న మాత్రం అందుకు విరుద్ధంగా సాగుతుందని ధర్మవరంలో జరుగుతున్న సహకారమే అందుకు నిదర్శనం. గత ప్రభుత్వంలో యూనియన్ నాయకులతో చట్టపట్టలేసుకొని ఆక్రమించుకున్న స్థలాలకు అధికార పార్టీ నాయకులు సహకరిస్తుండడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాజేసిన భూమిని రికవరీ చేసి అర్హులైన ప్లంబర్లకు కేటాయించేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

### అక్రమార్కులకు అండగా అధికారులు సైతం..

ప్రభుత్వ భూమిని ఇష్టారాజ్యంగా ప్లాట్లు వేసి బినామీ పేర్లతో దోచుకుంటున్న రెవిన్యూ అధికారులు మాత్రం మీనమేషాలు లెక్కించడం వెనక భారీ ఎత్తున ముడుపులు మారినట్లు ప్లంబర్స్ నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత పది రోజులుగా తమకు జరుగుతున్న అన్యాయంపై రోడ్డెక్కిన అధికారులు పట్టించుకో లేదని అర్హులైన ప్లంబర్స్ కన్నీరు మున్నీరవుతున్నారు.

### నేడు తహసిల్దార్ కార్యాలయం వద్ద బాధితులు ఆందోళన..

650 -2 సర్వే నెంబర్ లో తమకు జరుగుతున్న అన్యాయంపై సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమానికి సన్నద్ధ మైనట్లు తెలుస్తోంది. వీరంతా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తమ ఆందోళనను ఉధృతం చేయడానికి కార్యాచరణ రూపొందించినట్లు సమాచారం. ఆందోళనకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు ఆధ్వర్యంలో నేతృత్వం వహించనున్నట్లు ప్లంబర్స్ పేర్కొన్నారు.

## మహిళా సాధికారతే సీఎం చంద్రబాబు ధ్యేయం

▸▸ మొదటి పేజీ తరువాయి

మంత్రి సవిత మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతకి అన్న ఎన్టీఆర్ తో పాటు సీఎం చంద్రబాబు కూడా అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మహిళలతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన అన్న ఎన్టీఆర్ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా మహిళా యూనివర్శిటీని ప్రారంభించారన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా ఆస్తిలో సగ భాగం కల్పించారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సైతం తన పాలనలో మహిళలకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. విద్యా, ఉద్యోగావకాశాల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. రాజకీయాల్లోనూ వారికి ప్రాధాన్యమిచ్చారన్నారు. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా భరోసా ఇస్తూ పలు పథకాలను రూపకల్పన చేశారన్నారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేసి, మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్య కల్పించారన్నారు. దీపం పథకానికి శ్రీకారం చూట్టారన్నారు. ఇటీవల మహిళా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా 11.50 లక్షల మంది మహిళలకు మేలు కలిగేలా రూ.4 వేల కోట్ల విలువైన రుణాలు, ప్రయోజనాలు సీఎం చంద్రబాబునాయుడు



అందించారన్నారు. 1 లక్షా 2 వేల మంది మహిళలకు టైలరింగ్ లో శిక్షణ అందజేసి, ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తున్నామన్నారు.

ఆడబిడ్డల పట్ల నిర్లక్ష్య ధోరణి, వివక్ష సరికాదని మంత్రి సవిత తెలిపారు. మగ బిడ్డలతో సమానంగా ఆడ బిడ్డలకు అన్ని అవకాశలూ కల్పించాలన్నారు. ప్రతి ఒక్క మహిళ మొబైల్ లో "శక్తి" యాప్ డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి సహాయం పొందగలరు. అనంతరం ఎస్పీ వి. రత్న మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్.ఓ.ఎస్ బటన్ నొక్కిన వేంటనే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు, డయల్ 112 నెంబర్ కు చేరుతుంది.వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని మంత్రి సవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న, ఆర్డీవో సువర్ణ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

### పూలమాలలు వేసి నివాళులర్పించిన పంచాయితీ వార్డు సభ్యులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర సాధనకు ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఆదివారం ఉరవకొండలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద వార్డు సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్, మీనుగ రామాంజనేయులు, చేజాల ప్రభాకర్, మీనుగ రవి తదితరులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ గౌరవ సభ్యులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతోనే ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకోగలిగామని, ఆయన త్యాగాన్ని ఎవరు మరువలేనిదని అన్నారు. త్యాగదనులు అమరజీవికి మనందరం రుణపడి ఉన్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆపద్బాంధవ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేల్పుల మురళి, ఆటో సీనా, నవీన్, ఈడిగ వేణు గౌడ్, నూర్, శంకర్ సుదర్శన్, ఎస్ కే ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ బి.గోపాల్, మోపిడి చంద్ర , రాజు, గంగాధర్, పంచాయితీ ఎలక్ట్రిషన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పందుల స్వైర విహారం... విజృంభిస్తున్న విష జ్వరాలు

### పట్టించుకొని అధికారులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంకు దగ్గర కాలనీలో పందులు గుంపులు స్వైర విహారం చేస్తున్నాయి. అడ్డం వచ్చిన ప్రజలపై తిరగబడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం పై ఆ కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. మురికి కాలువలు సరిగ్గా లేనందున నీరంతా బయటికి రావడం వలన పందులు గుంపులు గుంపులుగా చేరి దీనివలన దోమలు వ్యాప్తి చెంది ప్రజలకు కుట్టడం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. అధికారులు మాత్రం దీనిపై స్పందించడం లేదు. కనేకల్ మండల కేంద్రం అతి సమీపంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం పక్కనే గుంపులు గుంపులుగా పందులు నివాసం ఉంటున్న వీటిని ఊరికి దూరంగా పెట్టేలా అధికారులు చర్యలు చేపట్ట లేకపోవడం వలన పందులు జననివాసం దగ్గరికి వచ్చి నానా హంగామా సృష్టిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు పందులను ఊరు బయట ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

## పదో తరగతి పరీక్షల కేంద్రాలను పరిశీలించిన జిల్లా అబ్జర్వర్ సుబ్బారావు

**- ఏర్పాట్లపై సంతృప్తి... పలు వివరాలు ఏడిని అడిగి తెలుసుకున్న అబ్జర్వర్**
**- పరీక్షలు పక్కాగా నిర్వహించాలని ఆదేశం..**





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షల జిల్లా అబ్జర్వర్ సుబ్బారావు ఆదివారం అనంతపురంకు చేరుకు న్నారు. ఏసీ గోవింద నాయకతో పాటు ఆయన అనంతపురం పట్టణంలో శ్రీ పొట్టి శ్రీరాములు నగరపాలక బాలురు ఉన్నత పాఠశాల, శారద నగరపాలక బాలికల ఉన్నత పాఠశాల లోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అబ్జర్వర్ మాట్లాడుతూ.. ఈ రెండు పరీక్షల కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, అక్కడ అన్ని విధాలుగా సెంటర్లో బాగా ఉన్నాయన్నారు. విద్యార్థుల గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షలు రాయడానికి వచ్చే రోజుల్లో నూనె పదార్థాలతో చేసిన అల్పాహారం తీసుకోకూడదని సూచించారు. అదేవి ధంగా ఓఎంఆర్ షీట్, ఆన్సర్ షీట్ లు మనదా? వేరే వారిదా అని ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకొని, 15 నిమిషాలు ప్రశ్న పత్రం చదివిన తర్వాత ప్రశాంతంగా సమాధానాలు రాయాల న్నారు. అంతేకాకుండా సమాధానాలు క్షుణ్ణంగా, క్లారిటీగా, నీటిగా రాయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ సెల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రినిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకూడదని సూచించారు. అదేవిధంగా సి ఎస్, డిఓ లు ఉదయం 7:30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఇన్విజిలేటర్లు 8 గంటలకు చేరుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా సిఎస్ , డిఓ లు, ఇన్విజిలేటర్లు, స్క్వాడ్ బృందాలు తమ సెల్‌ఫోన్ లను పరీక్ష కేంద్రంలోకి తీసుకెళ్లకూడద న్నారు. సిఎస్ మాత్రం తమ సెల్ ఫోన్ ను హెచ్‌ఎం రూంలో పెట్టి అత్యవ సరం అయితే హెచ్ఎం రూము నుండి ఉన్నతాధికారులకు సమాచారం అం దించాలన్నారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్న పత్రాలను ఒకటికి రెండుసార్లు పరి శీలించి విద్యార్థులకు అందజేయాలన్నారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా ఇన్విజిలెటర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థులు మంచి వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని మౌలిక వసతులు కల్పించాలని సిఎస్,డివోలను ఆదేశించారు. ఆ తర్వాత కె. ఎస్ ఆర్ స్కూల్ కు వచ్చి అక్కడ పరీక్షలకు సంబంధించిన వివరాలను ఏసిని అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలకు చోటు లేకుండా పరీక్షలను విజయవంతం చేయాలని ఆదేశించారు.

### జిల్లాలో రేపటి నుంచి జరిగే 10వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**ఎస్పీ పి.జగదీష్**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా రేపటి నుండి జరగను న్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశా మని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొ న్నారు. విద్యార్థులు ఎలాంటి సెల్ఫో న్లు, స్మార్ట్‌వాచ్‌లు, పర్సులు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు... ప్రత్యేక పోలీసు బృందాలచే పరీక్షా కేంద్రాల వద్ద పెట్రోలింగ్ ముమ్మరంచేశారు. పరీక్ష కేంద్రాల సమీప ప్రాంతాల్లో పరీక్షలు ముగిసేంతవరకు జిరాక్స్/ ప్రింటింగ్ సెంటర్లను పోలీసులు మూసి వేయించారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పోలీస్ శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

# యాడికి వస్తున్నా...

▸▸ మొదటి పేజీ తరువాయి



కూడా మాయం చేస్తారేమో..? ఇకపై ఇలాంటివి జరగనివ్వను.

**ఏప్రిల్‌లో యాడికి వస్తున్నా..**

ఏప్రిల్ మాసంలో యాడికి వస్తున్నాను. యాడికాడ లెక్కలు సరి చేస్తా. ఎవరి ఇంటి ముందు చెత్త వాళ్లు ఊడ్చిపడేస్తే యాడికి మరింత బాగుంటుంది. రండి అంతా కలిసి ఏకమై యాడికి ని పరిశుభ్రంగా ఉంచుకుందాం అని పిలుపునిచ్చారు. వచ్చే సంవత్సరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి సొంత డబ్బులతో బ్రహ్మోత్సవాలు జరిగేలా చూస్తా. స్వామి బ్రహ్మోత్సవాలు జరిగేందుకు ఎవరిని డబ్బులు అడగాల్సిన అవసరం లేకుండా చేస్తా. యాడికిలో నీటి కొరత ఉంది. దాని పరిష్కరించే బాధ్యత తీసుకుంటారు. జెసి అంటే ఏపీ తెలంగాణలో అందరికీ తెలుసు. నేను ఏ విధంగా పనిచేస్తాను కూడా తెలుసు. ఎవరు ఇంట్లో నుండి చెత్త బయటకు వెయ్యకూడదు. మీ ఇంటి వద్ద పంపించే మార్గం చేస్తా ఇంటి వద్దనే చెత్త వారు సేకరిస్తారు. ప్రభుత్వంలో డబ్బులు లేవు అందరూ చేయి చేయి వేస్తే యాడికి మరింత అభివృద్ధి చేస్తానని.. మొన్ననే తిమ్మాపురం గ్రామాన్ని అభివృద్ధి చేశా. వెళ్లండి అభివృద్ధి అంటే ఏమిటో అక్కడ కనిపిస్తుంది. ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తా.. దేవుడు నాకు ఎన్నో ఆస్తులు ఇచ్చాడు. తాడిపత్రి ప్రజలు నాకు జీవితాన్ని ఇచ్చారు. తాడిపత్రి నియోజకవర్గ ప్రజలకు సేవకుడి లాగా పని చేస్తా.. మీ అందరి రుణం తీర్చుకుంటానని జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

**నారా లోకేష్ తాడిపత్రి మున్సిపాలిటీ గురించి మాట్లాడటం సంతోషంగా ఉంది..**

మంత్రి నారా లోకేష్ తాడిపత్రి మున్సిపాలిటీ గురించి మాట్లాడడం సంతోషంగా ఉంది. జెసి ప్రభాకర్ రెడ్డి అమలుపై ఆయన ప్రస్తావించడం, మున్సిపాలిటీలో అభివృద్ధి చెందాలంటే జెసి ప్రభాకర్ రెడ్డిల కమిట్మెంట్తో పనిచేయాలని సూచించడం ఆనందంగా ఉంది.

### అసలే ఇరుకు రోడ్డు..

# ఆపై ఆక్రమణలు




**వాహనాల రాకపోకలకు ఇబ్బందులు**
**ఆక్రమణలను తొలగించాలని అధికారులకు విన్నపం**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కంబదూర్లో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రతరమవుతుంది. చెక్ పోస్ట్ సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు రోడ్డుకిరువైపులా ఉన్న ప్రభుత్వ స్థలాలను పలువురు ఆక్రమించు కోవడంతో ఇరుకు రోడ్డుగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.రోడ్లు భవనాలశాఖ స్థలాల్లో ఇష్టా రాజ్యాగ కొందరు వ్యాపార దుఃఖనాలు ఏర్పాటు చేసి ఆ బంకులు అద్దెలకు ఇవ్వడంతో ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున్న గండి పడుతోంది. ఆక్రమణలను తొలగించాలని పలుమార్లు ప్రజలు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో సమస్య పట్టించుకోలేదు. నిత్యం ప్రజలతో కిటకిటలాడే పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, అధికారులు పట్టించుకోకపోవడంతో తాము చాలా ఇబ్బంది పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. రోడ్డు ఇరుకుగా ఉండడంతో కొన్ని సమయాలలో రోడ్డుపై ప్రమాదాలు జరిగాయి. గతంలో రెవెన్యూ, రోడ్లు, భవనాల శాఖ అధికారులు ఆక్రమణలను తొలగిపుకోపం గతంలోనే సర్వే నిర్వహించి అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేటికీ కార్యరూపం దాల్చలేదు దింతో అధికారులపై సర్వత్ర విమర్శలు ఉన్నాయి. కంబదూరు మండలానికి కోట్ల రూపాయలు నిధులు మంజూరు అవుతున్నప్పటికీ ఈ ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టడంలో పాలకులు, అధికారులు విఫలమవుతున్నారనీ ప్రజలు మండిపడుతున్నారు. ప్రధానంగా గతంలో రోడ్డు నిర్మాణం పనులు చేప అధికారులు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్డుపైనే జీవనదుల మురికినీరు ప్రవహిస్తోంది. దీంతో గ్రీన్ కార్పెట్ తో అనారోగ్య సమస్యలకు స్వాగతం పలికినట్లు ఉందని గుసగుసలు లేకపోలేదు. అటు పాలకులు, ఇటు అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రౌడీ షీటర్లకు బెలుగుప్ప పోలీసుల హెచ్చరికలు




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక పోలీసు స్టేషన్ లో ఆదివారం ట్రైనీ డిఎస్పి అష్రఫ్ ఆలీ ఎస్ఐ శివ రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు రౌడీ షీటర్ల కు హెచ్చరికలు చేస్తూ ప్రజా శాంతికి విఘాతం కలిగించిన, నేరాలకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించే వారిపై గట్టి నిఘా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాల నరసింహులు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**సోమవారం నుంచి పరీక్షలు : ఎంఈఓ మల్లారెడ్డి**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మార్చి 17వ తేదీ నుంచి (సోమవారం) జరగనున్న పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లలో పరీక్షలు నిర్వహిస్తున్నామని, రెండు పరీక్ష కేంద్రాలలో రెగ్యులర్ విద్యార్థులు 419 మంది పరీక్షలు రాస్తున్నారని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెగ్యులర్ విద్యార్థులు 210 మంది, శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 209 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారనీ, కంపార్ట్మెంటల్ విద్యార్థులు ఒక్కొక్క రోజు ఒక రకంగా విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుంటారన్నారు. విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఎంఈఓ తెలిపారు.

## కుందుర్పి ఏఎస్ఐ గా వెంకటేశులు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి ఏఎస్ఐగా వై వెంకటేశులు ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టినట్టు ఎస్సై జీవీ నగేష్ తెలిపారు. చాలా సంవత్సరాలుగా కుందుర్పి స్టేషన్లో ఖాళీగా ఉన్న ఏఎస్ఐ పోస్టులో వెంకటేశులు బాధ్యతలు తీసుకున్నారు. సత్యసాయి జిల్లా హిందూపురం రూరల్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ పదోన్నతిపై ఏఎస్ఐ గా కుందుర్పి స్టేషన్ కు వచ్చారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాలతో స్థానిక సిబ్బందితో కలిసి ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ బాధ్యతగా పనిచేస్తానన్నారు.

## ఏడిఏ కార్యాలయంలో అగ్ని ప్రమాదం...

**పలు రికార్డులు దగ్ధం**






**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఉరవకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో ఆదివారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఏడిఏ కార్యాలయం వెనుక వైపు కంప చెట్లు, చెత్తాచెదారం పేరుకుపోవడంతో అక్కడ ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్ల షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి. ప్రమాదం తీవ్రం కావడంతో మంటలు ఏడిఏ కార్యాలయం లోకి సోకి అక్కడ ఉన్న రికార్డులు అగ్నికి ఆహుతి అయ్యాయి. అగ్ని ప్రమాద ఘటన సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఉరవకొండ అర్బన్ సీఐ అక్కడికి చేరుకుని ప్రమాదానికి సంబంధించి వివరాలను వ్యవసాయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కాలిపోయి దగ్ధమైన రికార్డుల వివరాలను అగ్నిమాపక అధికారులు, సిఐ మహానంది వ్యవసాయ అధికారుల నుంచి సేకరించాల్సి ఉంది.

## పట్టించుకోని అధికార యంత్రాంగం

### బుక్కపట్నం మండలంలో శ్మశాన వాటిక స్థలం లేని గ్రామాలు ఎన్నో..

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండలం బుచ్చయ్య గారి పల్లి, సిద్ధరాంపురం, పాముదుర్తి, గసికవారిపల్లి, కృష్ణాపురం గ్రామాల్లో దాదాపు 1000 కుటుంబాలు దళితులు నివాసం ఉంటున్నారు. తాతల కాలం నుంచి మృతదేహాలు ఖననం చేసేందు కు స్మశాన వాటిక కావాలని కోరుతున్నా అధికార యంత్రాంగం పట్టించు కోలేదు. ప్రభుత్వ పోరంబోకు స్థలాలు ఆక్రమణకు గురికావడంతో ఎక్కడ బడితే అక్కడ మృతదేహాలు ఖననం చేసేందుకు పెత్తందారులు అంగీకరిం చడం లేదు. మా మొర ఆలకించండి మహాప్రభో చావులోనైనా సంతోషాన్ని ప్రసాదించండి అంటూ ఏళ్ల తరబడిగా ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ దళితులు కాళ్లరిగేలా తిరుగుతున్నా అధికారులకు కనికరం కలగడం లేదు. బుచ్చయ్య గారి పల్లిలో ఇటీవల దళితులు మృతదేహాన్ని ఖననం చేసేందుకు తీసుకెళ్తే ఈ స్థలం మాదంటూ కొందరు అడ్డుకున్నారు చేసేది లేక దళితులు మృతదేహాన్ని తీసుకొచ్చి ఆందోళన చేపడితే అక్కడకు వచ్చిన అధికారులు మీ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఆ హామీ కూడా ప్రస్తుతం అటకెక్కింది. పది సంవత్సరాలుగా ఇదే విషయమై పోరాటం సాగిస్తున్నా ఏ ఒక్కరూ కూడా స్పందించడం లేదన్నారు. దళితులంటే ప్రభుత్వాలకు చిన్న చూపని అందుకే మా సమస్యలు పట్టించుకోవడంలేదని దళితులు వాపోతున్నారు.

**ధనిక, పేద ఇలా మనిషి జీవనం ఎలాగున్నా చనిపోయినప్పుడైనా ప్రశాంతంగా సాగనంపేందుకు మృతదేహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి ఖననం చేసేందుకు జాగా లేకపోతే ఆ బాధ వర్ణనాతీతం. ఏళ్ల తరబడిగా మృతదేహాలు ఖననం చేసేందుకు ఆరడుగుల జాగా లేక ఆయా గ్రామాల్లో అష్ట కష్టాలు పడుతున్నారు. మృతదేహాలను పూడ్చి పెట్టేందుకు స్థలం లేక, తవ్విన గోతిలోనే తవ్వి మృతదేహాలు ఖననం చేసేందుకు మనసు రాక తల్లడిల్లి పోతున్నారు. పాలకుల నిర్లక్ష్యం అధికారుల వైఫల్యం కారణంగా చచ్చినా దళితులకు కష్టాలు తీరడం లేదు.**

# అరడుగుల.. జాగాకు అగచాట్లేనా!



### పాలకుల నిర్లక్ష్యమే దళితులకు శాపం....



స్వాతంత్రం వచ్చి ఏళ్ళు గడుస్తున్నా ఎప్పటికీ అంటరానితనం వివక్ష గ్రామాల్లో వేళ్ళునుకుని ఉండడానికి కారణం పాలకుల నిర్లక్ష్యమే. కనీసం మృతదేహాలకు ఖననం చేసేందుకు ఆరడుగుల జాగా కోసం పోరాటం చేయాల్సిన దుస్థితి బాధాకరం. ఇప్పటికైనా పాలకులు అధికార యంత్రాంగం నిద్ర మత్తు వదిలి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ దళితుల స్మశాన వాటికకు స్థలం కేటాయింపు చేపట్టాలి. లేనిపక్షంలో ఆందోళనను రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తాం.

**ధూపం పల్లి కేశప్ప, జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు**

### ప్రభుత్వ అధికారులైన మాకు దారి చూపండి

ఎన్నో ఏళ్లగా గ్రామంలో జీవిస్తున్నాం ఎంతోమంది నాయకులు హామీలు ఇచ్చారు వెళ్తున్నారు కానీ మాకు స్మశాన వాటికకు పరిష్కారం మార్గమే చూపలేదు కేవలం రాజకీయాల కోసం మాత్రమే దళితులని వా డుకొని వెళ్తున్నారు తప్ప మాకు సొంత స్మశాన స్థలం చూపించకపోవడం బాధాకరం ప్రభుత్వ అధికారులు మాపై దయవుంచి మాకు స్మశాన వాటికన్న కేటాయిం చాలని కోరుతున్నాము

**గంగులప్ప. బుచ్చ గారి పల్లి నివాసి**

---

## 19 న 23 ద్విచక్ర వాహనాల వేలం

**- ఎస్ఐ మహమ్మద్ గౌస్**



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 29/2023 సెక్షన్ 102 సిఆర్పిసి కేసు లోని ఎలాంటి రికార్డులు లేని వాహన యజమాను లు తెలియని 23 ద్విచక్ర వాహనాలను(స్క్రాప్) అధికారుల సమక్షంలో ఈ నెల 19న గార్లదిన్నె పోలీస్ స్టేషన్ లో వేలం వేయడం జరుగుతుంది అని ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటకు వచ్చే గుజారి యజమానులు ధరావత్తు 500 కట్టి వేలం పాటలో పాల్గొనాలని ఎస్ఐ తెలిపారు.

## టెన్త్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు : సీఐ కౌలుట్లయ్య



**నార్పల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజక వర్గంలోని నార్పల, శింగనమల, గార్లదిన్నె మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని శింగనమల సుఐ కౌలుట్లయ్య తెలియ జేశారు.ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, పర్సులు ,ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందని తెలిపారు.పరీక్ష కేంద్రాల సమీప ప్రాంతాల్లో పరీక్షలు ముగిసేంతవరకు జిరాక్స్,ప్రింటింగ్ సెంటర్లు మూసివేయాలని సూచించారు.పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి పోలీస్ శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటు న్నట్లు ఆయన తెలిపారు.

## పట్టణంలో పారిశుద్ధ్య చర్యలు



**కదిరి టౌన్,మేజర్ న్యూస్ :** ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భం గా రాష్ట్రంతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడం జరుగుతుంది. భక్తుల సౌకర్యార్థం పట్టణంలో పారిశుద్ధ్య చర్యలు మున్సిపల్ కమి షనర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది చేపట్టారు. మురుగునీరు కాలువలు శుభ్రపరచడం తోపాటు రోడ్లపై ఏర్ప డిన గుంతలు సైతం పూర్తి చేయడం జరిగింది. స్వామివారి రథోత్సవం సందర్భంగా లక్షలాది మంది భక్తులు దర్శించుకోవడానికి వస్తారని, భక్తుల సౌకర్యార్థం మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు.

---

# గ్రామాల్లో శుభ్రతకు నోచుకోని... మంచినీటి ట్యాంకులు

### పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు

### ట్యాంకు వద్ద కనిపించని శుభ్రత వివరాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేసవి ఎండలు మండుతున్న ప్రస్తుత తరుణంలో తాగునీటి సరఫరాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గ్రామాల్లో కలుషిత నీటి సరఫరాతో వ్యాధులు ప్రభలే ప్రమాదం పొంచి ఉంది. మండలంలో చాలా గ్రామ పంచాయతీల్లో ట్యాంకుల ద్వారానే మంచినీటి సరఫరా కొనసాగుతోంది. ట్యాంకుల శు భ్రతకు సకాలంలో చర్యలు చేపట్టకపోతే జనం రోగాల బారిన పడాల్సిం దే. ట్యాంకుల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లి మురుగు తొలగించాల్సిన అవసరం ఉంది. గ్రామాల్లో కాలానుగుణ వ్యాధులు, విష జ్వరాలు సోకే అవకాశం ఉన్నందున పంచాయతీ పరిధిలోని తాగునీటి ట్యాంకులు ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాల్సి ఉంది. ట్యాంకులు శుభ్రం చేయించి, తేదీ కనిపించేలా బోర్డు ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే పంచాయితీ కార్యదర్శులు తమకు ఏమీ పట్టనట్టు ఎక్కడా మంచి నీటి ట్యాంకులను శుభ్రపరిచిన దాఖలాలు కనిపించడం లేదన్న విమర్శలు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు గాలికి వదిలేసిన గ్రామస్థాయి అధికారులు మమ్మల్ని అడిగేవారు ఎవరు లేరన్న చందంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని నింబగల్లు గ్రామంలో నెలలు తరబడి ట్యాంకు శుభ్రం చేసిన పాపాన పోలేదని, ఎప్పుడో గతంలో శుభ్రం చేసి చేతులు దులుపుకున్నట్లు స్థానికులు మండిపడుతున్నారు. ఇంద్రావతి గ్రామం లో కొన్ని నెలల సమయం దాటినా ట్యాంకు శుభ్రతకు నోచుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కోనాపురం, షేక్షానిపల్లి, బూదగవి, ఆమిద్యాల తదితర గ్రామాల్లో తాగునీటి ట్యాంకులు ఎప్పుడు శుభ్రం చేస్తారో తెలియడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



నింబగల్లులో శుభ్రతకు నోచుకోలేని మంచినీటి ట్యాంకు



ఇంద్రావతిలో వివరాలు లేని బోర్డు

#### కనిపించని వివరాలు

గ్రామాల్లో తాగునీటి ట్యాంకుల్ని కనీసం రెండు వారాలకు ఒకసారి తప్పకుండా శుభ్రం చేయాలి. శుభ్రం చేసిన తేదీ, మళ్లీ చేయాల్సిన తేదీ స్పష్టంగా కనిపించేలా పూర్తి వివరాలు ట్యాంకు వద్ద రాయాలి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడా అలాంటి వివరాలు కనిపించడం లేదు.

#### పట్టణానికి రంగు మారిన నీరే దిక్కు:

పట్టణంతో పాటు మరో ఏడు గ్రామాలకు గ్రామీణ తాగునీటి పథకం ద్వారా సరఫరా అవుతున్న తుంగభద్ర జలాలు గత కొన్ని నెలల కాలంగా రంగు మారి కలుషితంగా కొళాయిల వెంబడి వస్తున్నాయి. గ్రామీణ తాగునీటి పథకం ద్వారా ఉరవకొండ పట్టణముతో పాటు నింబగల్లు, రేణుమాకులపల్లి, రాయంపల్లి, నేరమెట్ల, వ్యాసాపురం, బూదగవి, వెలిగొండ గ్రామాలకు నింబగల్లు గ్రామం వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల నుంచి తుంగభద్ర జలాలు సరఫరా చేస్తున్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ ల వద్ద నిర్వహణ లోపం కారణంగా ఏడు గ్రామాలతో పాటు పట్టణానికి కలుషితమైన, రంగు మారిన మురికి నీరు సరఫర అవుతుండడంతో ఎక్కడ విష జ్వరాలు ప్రబలుతాయోనని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

---

## ఫయాజ్ బాషా కుటుంబం పై అల్లా దీవెనలు ఎల్లవేళలా ఉండాలి....

### ఇమామ్లకు, మౌజాన్లకు రంజాన్ కానుక పంపిణీ చేసిన ఫయాజ్ బాషా

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ఫయాజ్ భాషా కుటుంబం పై అల్లా దీవెనలు ఎల్లవేళలా ఉండాలి అంటూ ముస్లిం మత పెద్దలు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఫయాజ్ భాషా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ ఫయాజ్ భాష పట్టణంలోని తన నివాసంలో రంజాన్ కానుక పంపిణీ చేశారు. దాదాపు 30 మసీదులలో ఉన్న 60 మందిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఇమామ్లకు రూ.6,500, మౌజనులకు రూ. 3,500, ఒక జత బట్టలు, ఒక ఖర్జూరపు ప్యాకెట్ అందజేశారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ ఫయాజ్ భాష మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఫయాజ్ భాషా



ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇమామ్లకు, మౌజాన్ల కు రంజాన్ కానుక అందించడం జరిగిందన్నారు. అలాగే ఫయాజ్ భాష ట్రస్ట్ ల్యాబ్ నందు గర్భిణీ స్త్రీలకు షుగ ర్, బిపి లాంటి మరికొన్ని ఉచిత పరీక్షలు చేస్తున్నామన్నారు. నేటి ఇమా మ్లకు, మౌజనులకు కూడా ల్యాబ్ నందు ఉచిత పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.అలాగే క్యాన్సర్ పేషెంట్లకు ఆర్థిక సాయం, టీబి పేషెంట్లకు పౌష్టికాహారం, వడ్డీ లేని రుణాలు, పేద ప్రజలకు ఉచిత పట్టాలు ఇలా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సేవే పరమార్థమే ఫయాజ్ భాషా ట్రస్ట్ యొక్క లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ఫయాజ్ భాష ఫస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి పాదాలను తాకిన సూర్యకిరణాలు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణం లోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలోని స్వామి వారి పాదాలను ఉదయం సూర్యభగవానించే వెలుగుందిన సూర్యకిరణాలు స్వామివారి పాదాలను కొన్ని నిమిషాల పాటు తాకడం జరిగిందని అర్చకులు కొనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ చక్రధర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు స్వామి పేరిటన ప్రత్యేక పూజలు, అర్చనలు, మంగళహారతి భక్తాదుల నడుమ ఘనంగా నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి పాదాలను సూర్యకిరణాలు తాకినప్పుడు



అన్ని శుభమే జరుగుతాయని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు దైవ సేవ, దైవ పూజలు నిర్వహించుకోవాలని తెలిపారు. చెన్నకేశవ స్వామి ఆలయంలో విశేష సేవా కార్యక్రమాలు, పౌర్ణమి గరుడ సేవలు, కళ్యాణోత్సవాలు, హిందూ సాంప్రదా యానికి సంబంధించిన పండుగలు నిర్వహిం చడం జరుగుతుందని, దాతల సహాయ సహకారాలను మరువలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేశులు, అడహాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తాదురు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి

## – నివాళులర్పించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతిని పురస్కరించుకుని, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్రం కోసం పోరాడిన పొట్టి శ్రీరాములు గారి త్యాగం కారణంగా మద్రాసు రాష్ట్రం నుంచి ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందని, ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు తమ ప్రాణాలను అర్పించి, 56 రోజుల నిరాహార దీక్ష అనంతరం అమరత్వాన్ని పొందిన పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, సాకే ఓబ్లేస్, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ, అంబటి సతీష్, బిజెపి మైనారిటీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, శ్యామ్రావు, బోయ పెద్ద లింగమయ్య , శంకర్ చంద్ర శేఖర్, అంగజాల రాజశేఖర, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, కుంచపు నారప్ప, గుండ పుల్లయ్య, జింక రామాంజనేయులు, చంద్రమౌళి, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

**-ఎస్సీ,ఎస్టీ,బీసీ వసతి గృహాల నుంచి 1070 మంది పరీక్షలకు హాజరు**

**– ఫలితాల్లో సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేరా?**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ వసతి గృహాల నుంచి 1070 మంది విద్యార్థిని,విద్యార్థులు హజరై పరీక్షలు హాజరౌతున్నారు. ఇందులో ఎస్సీ సంక్షేమ వసతి గృహాల నుంచి 375 మంది, ఎస్టీ వసతి గృహాల నుంచి 72 మంది, బీసీ వసతి గృహాల నుంచి 623 మంది విద్యార్థిని,విద్యార్థులు ఉన్నారు. గత మూడు నెలల నుంచి పదవ తరగతి విద్యార్థులపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయా శాఖల వార్డెన్లు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు సబ్జెక్టు టీచర్లతో ప్రత్యేక తరగతులు చెప్పించారు. ప్రతి రోజు ఉదయం, రాత్రి స్టడీ అవర్స్, వీక్లీ టెస్టులు నిర్వహించారు. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై ఉన్న భయాన్ని పోగొట్టేందుకు, పరీక్షల్లో సమాధానాలు ఎలా రాయాలి, మార్కులు ఎలా తెచ్చుకోవాలన్న టిప్స్ వాటిపై ప్రేరణ తరగతులను కూడా ఆయా వసతి గృహాల అధికారులు పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించారు. మొత్తానికి వసతి గృహాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు మంచి ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు వార్డెన్లు, అధికారులు అన్ని విధాలా సన్నద్ధం చేసినట్లు సమాచారం. అయితే ఏడాది పది ఫలితాల్లో సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు ఉత్తీర్ణత ఫలితాలే ఆయా శాఖల అధికారులు, వార్డెన్లు పనితీరును నిర్ణయించనున్నాయి.

# జిల్లాలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ల పరిధుల్లో చురుకుగా ఉన్న రౌడీషీటర్లకు ఆయా పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రస్తుతం వారి జీవన విధానం, ప్రవర్తనలపై ఆరా తీశారు. నేరాల జోలికెళ్లకుండా బుద్ధిగా సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా చట్టపరంగా గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామానికి చెందిన ఎస్.దిలీప్ కుమార్ రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 1,06,900 చెక్కును రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఆ గ్రామ టిడిపి నాయకుల సమక్షంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫన్ కింద మంజూరైన సొమ్మును కుటుంబం ఆర్థికంగా ఉపయోగించుకొని ఎదగాలని సూచించారు.

## చరిత్ర అధ్యాపకులు సతీమణి పరామర్శించిన రాప్తాడు ఎమ్మెల్యే



బుక్కపట్నం మేజర్ న్యూస్ : పెనుగొండ పట్టణంలోని ఆదివారం శ్రీ పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు చరిత్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ ప్రతాప్ సతీమణి అనారోగ్యంతో బాధపడు తుండడంతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వారి నివాసానికి విచ్చేసి పరామర్శిం చారు వారు మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రామగిరి మండల మాజీ జడ్పిటిసి రామ్మూర్తి నాయుడు సత్యసాయి జిల్లా తెలుగుదేశం బీసీ జిల్లా అధ్యక్షుడు రంగయ్య పట్టణ నాయకులు టెంకాయల ఫరూక్ అధ్యాపకులు రామన్న జయప్ప హనుమంతు నవీను పాల్గొన్నారు.

# సూర్య చంద్రప్రభ ఉత్సవ వాహనాలపై శ్రీ వారు



కదిరి, మేజర్ న్యూస్ : ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం శ్రీవారు సూర్యప్రభ వాహనం పై తిరువీ ధుల్లో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. యాగశాలలో నిత్య కైంకర్యాలు నిర్వహించిన అనంతరం సూర్యప్రభ వాహనంపై శ్రీవారు ఆసీనులై భక్తులకు దర్శనం ఇచ్చారు. అలాగే రాత్రి చంద్రప్రభ వాహనంపై భక్తులకు స్వామి వారి దర్శన మిచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి యాగశాలలో నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం మంట పోత్సవానికి శ్రీవారిని అర్చకులు తరలించారు. ఆచార్య రిత్వికులు మంత్రోచ్చారణలతో చంద్రప్రభ వాహనంపై శ్రీవారిని ఊరేగింపు నిర్వహిం చారు. సూర్య, చంద్రుల ఉత్సవ కార్యక్రమానికి పట్ట ణానికి చెందిన దివంగత అంబే ఆదిమూర్తి కుమారులు ఉభయదారులుగా వ్యవహరించారు. స్వామివారిని చంద్రప్రభ వాహనంపై దర్శించుకునేందుకు ప్రజల పెద్ద ఎత్తున తరలి వచ్చారు. కార్యక్రమంలో ఆలయ ఉప సహాయ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఆలయ అధికారులు పాల్గొన్నారు. స్వామివారి ఉత్సవం సందర్భంగా కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి పర్యవేక్షణ లో పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది బందోబస్తు చేపట్టారు.



## ప్రభుత్వ పెన్షనర్ల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### – ప్రారంభించిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్ : ప్రభుత్వ పెన్షనర్ల ఆధ్వర్యం లో పట్టణంలోని కోర్టు ఎదురుగా చలివేంద్రం శని వారం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటుచేసి మూడు నెలల పాటు పట్టణ ప్రజల దాహం తీర్చడానికి మీరు చేస్తున్న సేవ గణనీయమైందన్నారు. అనంతరం ఆయన పెన్షనర్ల తో కలిసి ప్రజలకు మజ్జిగ అందించారు. ఈ కార్యక్రమంలోపెన్షనర్ల అధ్యక్షుడు సత్య ప్రసాద్ రెడ్డి, సంగటి వీరారెడ్డి, హనుమంత్ రెడ్డి, ఆదినారాయణ హాజరయ్యారు.

## ఖాద్రీశుడిని దర్శించుకున్న కలెక్టర్ టీఎస్ చేతన్



కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహస్వా మి ని ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కుటుంబ సమేతంగా దర్శించు కోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆలయానికి రాగా ఆలయ ఉప సహాయ కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన రుత్వికులు ఏవీ నరసింహా చార్యులు జిల్లా కలెక్టర్ కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయం లోని రంగనాయక మండపంలో స్వామి వారి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేస్తూ స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి ఆశీర్వచనాలు పలికారు. కలెక్టర్ కు శేష వస్త్రం కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డిఓ ఎన్వీఎస్ శర్మ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పొట్టిశ్రీరాములు జీవితాన్ని నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలి

## – నగర మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పొట్టిశ్రీరాములు జీవితాన్ని నేటిత రం యువత ఆదర్శంగా తీసుకోవాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు.పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయము ఆవరణంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, పలుమార్లు జైలుకు వెళ్ళిన స్వాతంత్ర్య పోరాటం చేసిన గాంధేయవాది అన్నారు.మద్రాసు రాజధానిగా ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు వారి బాధలపై ఉద్యమించి తెలుగు వారి కోసం రాష్ట్రం కావాలని ఉద్యమించి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి తన పోరాటంలో ప్రాణాలు కూడా



లెక్కచేయకుండా అమరులు అయ్యారని పేర్కొన్నారు.పొట్టి శ్రీరాములు మరణానంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, లాలు, కమల్ భూషణ్, సాకే చంద్రలేఖ, రాజేశ్వరి,డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎస్ఈ చంద్రశేఖర్,డి ల్ఈ నరసింహులు,వైసిపి నాయకులు కుళ్లాయి స్వామి,కాకర్ల శ్రీనివాసులు, గంగాధర్ నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం

### – పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు : ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :లి మండల వ్యాప్తంగా సోమవారం నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు జరగనున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద రాయదుర్గం గ్రామీణ సీఐ కే.వెంకటరమణ పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి చరవాణిలు, స్మార్ట్ వాచెస్, పర్సులు, ఇంకా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందన్నారు. సజావుగా సాఫీగా జరగడానికి స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. మండలంలో పదో తరగతి విద్యార్థులు 531 మంది హాజరవుతున్నట్లు ఎంఈఓ 1 లక్ష్మన్న ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రంథాలయంను పరిశీలించిన జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి



గార్లదిన్నె మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయమును ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ, కార్యదర్శి పి.రమ గ్రంథాలయం ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయానికి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే గ్రంథాలయ పన్ను వివరములు అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న గ్రంథాలయ పన్ను బకాయిలు వెంటనే వసూలు చేయుటకు కృషి చేయవలెనని, గ్రంథాలయ అభివృద్ధికి సెస్ అత్యవసరమని తెలియజేశారు. అనంతరం పాఠకులతో గ్రంథాలయంలో అందుబాటు లో ఉన్న పుస్తకములను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి కె. యం. శిరీష , గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..

### – రైతుసంఘం రామాంజనేయులు



పుట్లూరు,మేజర్ న్యూస్ :విద్యుత్ షాక్ తో మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పుట్లూరులోని వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద సీపీఐ నాయకులు మీడిపా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ ఏపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ పుట్లూరు మండలం నాయకునిపల్లి గ్రామానికి చెందిన ఎర్రగోలయ్య రామమునిరెడ్డి అనే రైతు గత రెండు రోజుల క్రితం తన వ్యవసాయ పొలంలో ట్రాన్సఫారం వద్ద హెడ్ పీజ్ వేస్తూ విద్యుత్ ఘాతుకానికి గురై మృతి చెందడం బాధకరమని తెలియజేశారు. పుట్లూరు మండలంలో రైతుల సమస్యలు,వ్యవసాయ విద్యుత్ సమస్యలపై విద్యుత్ అధికారులతో పాటు రామముని రెడ్డి కూడా స్పందించి రైతులకు సహాయ సహకారాలు అందించేవారని తెలిపారు. అలాంటి రైతు భాందవుడు రామముని రెడ్డి విద్యుత్ ఘాతంతో మృతి చెందారని ప్రభుత్వం వెంటనే స్పందించి రామముని రెడ్డి కుటుంబానికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రంగనాయకులు, సుబ్బారాయుడు, రంగారెడ్డి పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయితీ పాలసముద్రం క్రాస్ లో నివాసం వుంటున్న వడ్డే వెంకట్రామప్ప నిరుపేద కుటుంబం ఇటీవల అతను అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ హిందూపూరం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి ఆదేశాలతో పాలసముద్రం తెలుగు దేశం పార్టీ నాయకులు రూ.10వేలు వెంకట్రమప్ప భార్యకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర వాల్మీకి సాధికారిక మెంబర్ బెల్లాల చెరువు చంద్ర, క్లస్టర్ ఇన్చార్జి మనోహర్, పంచాయితీ కన్వీనర్ జయచంద్ర రెడ్డి, కె సుబాన్ తెలుగు దేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు మూర్తి, గంగాధర్ (డీలర్) ఇర్షాద్ (డీలర్), కాటేపల్లి అంజి, నాగరాజు, తిప్పన్న, గంగరాజు, గిరి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో మీ కుటుంబానికి ప్రభుత్వం తరుపున సహాయం అందిస్తాం, అండగా ఉంటామని హామీ ఇచ్చామన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి ఎంపీ ఆర్థిక సాయం



రొద్దం, మేజర్ న్యూస్ : మండలంలోని నల్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పూల ఓబులేసు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వీరి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జీవి పి నాయుడు, రొద్దం నరసింహులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ తెదేపా నాయకుడు మృతి

### – పరామర్శించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ – నేడు గ్రామంలో అంత్యక్రియలు
### – హాజరుకానున్న ధర్మవరం నియోజకవర్గం బాధ్యుడు పరిటాల శ్రీరామ్

**తాడిమర్రి మేజర్ న్యూస్** మండలంలోని దాడితోట పంచాయతీ పరిధిలోని తురకవారిపల్లికి చెందిన తమ్మినేని రమేష్ నాయుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు పేర్కొన్నారు. పోస్టుమార్టం కొరకు ఆదివారం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పార్టీలో చురుకైన కార్యకర్తగా పేరు పొందాడు. ఆయన మృతి చెందినట్లు విషయం తెలుసుకున్న కార్యకర్తలు, నాయకులు, బంధువులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఆయనకు భార్యతో పాటు కుమార్తె కుమారుడు ఉన్నారు. పరామర్శించిన మంత్రి సత్యకుమార్ యాదవ్... రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన తమ్మినేని రమేష్ నాయుడు మృతదేహాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పరామర్శించి నివాళులర్పించారు. ఆదివారం ప్రభుత్వాసుపత్రిలో ఉండగా అక్కడికి వెళ్లి ప్రమాద విషయాలను అడిగి తెలుసుకున్నాడు. అనంతరం ప్రభుత్వం ఆయన కుటుంబానికి అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకి హామీ ఇచ్చారు. ఉమ్మడి అనంత జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్, తెదేపా మండల కన్వీనర్ కూచి రాము, జిల్లా తెదేపా నాయకుడు



పతకుమూరి జనార్దన్ నాయుడు, ధనుంజయ పాల్గొన్నారు.

**నేడు అంత్యక్రియలు...** తాడిమర్రి మండలం తురకవారి పల్లి గ్రామం లో తమ్మినేని రమేష్ నాయుడు అంత్యక్రియలు సోమవారం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు బంధువులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెదేపా ధర్మవరం నియోజకవర్గం వాద్యుడు పరిటాల శ్రీరామ్ తోపాటు పలువురు ప్రముఖులు హాజరవుతారని నాయకులు తెలిపారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయం

### – ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలోని తెలుగు భాష సంయుక్త రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తి నీటి తరానికి ఆదర్శప్రాయమని ధర్మవరం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య తెలిపారు. ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా స్థానిక వాసవి సర్కిల్లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య మాట్లాడుతూ తెలుగు భాషా సంయుక్త రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి ప్రాణత్యాగం చేశారని అలాంటి మహినీయుని పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరు అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లంపల్లి సుదర్శన్ గుప్త,కన్యకా పరమేశ్వరి దేవాలయం కమిటీ చైర్మన్ పిన్ను ప్రసాద్, వైస్ చైర్మన్ రాజా గోవింద్, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం మీడియా కమిటీ సభ్యులు గ్రంధే శ్రీనివాసులు, సభ్యులు మాగులూరు గంగాధర గుప్త, ప్రసాద్, రాజశేఖర్, బండ్లపల్లి రంగనాథ్, ముంటిమడుగు రాఘవేంద్ర, ఊకా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయం నందు అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇవాళ ఆరోగ్యపరంగా పేద ప్రజలకు నాణ్యమైన ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్యానీ అందిస్తూ ఇవాళ ఒక్కరోజే ఎల్ వో సి లు గాని లేక సీఎం రిలీఫ్ ఫండ్ కింద కానీ 47 లక్షల మొత్తాన్ని పేదలకు అందించడం జరిగింది కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, షాకే ఓబులేష్, రూరల్ అధ్యక్షులు చంద్ర శేఖర్,అంబటి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చిన్నమార్కెట్ సర్కిల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మార్పణం చేసుకున్న ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సేవ పరాయణుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం యువజన సంఘం, నాయకులు పాల్గొన్నారు.

## అప్పులు తీర్చలేక యువ రైతు ఆత్మహత్య



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని కలగళ్ళ గ్రామానికి చెందిన యువ రైతు అమర్నాథ్ (25)ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులకు అందజేసిన వివరాల మేరకు అమర్నాథ్ వ్యవసాయంతో పాటు కూలీ పనులకు వెళ్లడం మరియు పశువుల కాపరిగా జీవనం సాగించేవాడని గతంలో 2,00,000 /-అప్పుచేసి వడ్డీలు పెరిగిపోయి దాదాపుగా రెండున్నర లక్ష వరకు పెరగడంతో దీన్ని ఎలా తీర్చాలో సతమతమయి శనివారం రాత్రి సొంత నివాసంలోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య భవాని కుటుంబ సభ్యులు అందరూ ఆరుబయట నిద్రించగా అమర్నాథ్ మంచి నిద్ర సమయంలో ఇంట్లోకి వెళ్లి ఉరివేసుకున్నాడు. ఆదివారం రోజు తెల్లవారుజామున తలుపులు తీసి చూస్తే అమర్నాథ్ ఉరివేసు కొని వేలాడుతుండడం చూసి కుటుంబం కన్నీరు మున్నీరయింది స్థానిక పోలీస్ స్టేషన్ ఫోన్ చేసి జరిగిన సంగతి పోలీసులకు తెలియజేశారు. పోలీసులు బాడీని పోస్టుమార్టంకి తరలించారు.

## మహిళా శిరోమణి అవార్డు అందుకున్న 9వ వార్డ్ కౌన్సిలర్ దుర్గా మంజుల



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : పెనుగొండ పట్టణం లోని మార్కెట్ యార్డులో జరిగిన సత్యసాయి జిల్లా రచయిత సంఘం ఆధ్వర్యం లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో రాణించిన మహిళలకు మహిళా శిరోమణి పురస్కారాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఇందులో భాగంగా హిందూపురం మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ దుర్గా మంజుల, మహిళా శిరోమణి అవార్డు జిల్లా ఎస్పీ రత్న చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు కౌన్సిలర్లు టిడిపి మహిళా నాయకురాలు తదితరులు దుర్గా మంజులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్నికి ఆహుతైన 19 గొర్రెలు..



పుట్టపర్తి, మేజర్ న్యూస్:పుట్టపర్తి మండలంలోని గంగిరెడ్డిపల్లిలో శనివారం సాయంత్రం 19 గొర్రెలు అగ్నికి ఆహుతి అయిన ఘటన వెలుగు చూసింది. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు అడవి ప్రాంతమైన గుడిబాపనికుంట వద్దకు రైతు హంపి నాగరాజు మేపు కోసం గొర్రెలు తోలుకెళ్లారన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు అడవికి నిప్పు పెట్టడంతో గొర్రెలు ఉన్న చోట చుట్టూ మంటలు వ్యాపించి ఎటు వెళ్లలేక అందులో చిక్కుకొని 19 గొర్రెలు మృతి చెందాయని రైతు బోరున విలపించాడు. .దాదాపు 2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ ఘటనపై పశుసంవర్ధక శాఖ జెడి సుభద్రాసు సిబ్బందితో వెళ్లి సంఘటన స్థలంలో మృతి చెందిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించారు. అగ్నికి ఆహుతి 19 గొర్రెలు మృతి చెందిన విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి,మధుడి బిసి బాలుర వసతి గృహం నందు ఆదివారం హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష విద్యార్థులతో కలసి అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు.

## జాతీయ ఉత్తమ సర్పంచ్‌ను సన్మానించిన భాజపా జిల్లా నాయకులు



కదిరి టౌన్, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని గీత మందిరంలో నల్ల చెరువు మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచ రత్నమ్మ 2025 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి శాఖ న్యూఢిల్లీ వారిచే జాతీయ ఉత్తమ సర్పంచ్ గా పురస్కారం పొందారు. ఆదివారం భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా సమాచార చట్ట హక్కు జిల్లా కన్వీనర్ జయరాములు జాతీయ ఉత్తమ పురస్కారం అందుకున్న సర్పంచ్ రత్నమ్మ, ఉత్తన్న దంపతుల ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నంబుల పూలకుంట ఎంపీటీసీ అంజనప్ప, శివప్ర సాద్, లక్ష్మి నారాయణ, గంగాధర్, ఆనంద్, ఓబులేసు, జనార్ధన్,రెడ్డెప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే చర్యలు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: మద్యం లైసెన్స్ దారులు నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ నాగరాజు తెలిపారు. ఆదివారం ప్రొఫిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ నాగరాజు మాట్లాడుతూ బుక్కపట్నం మండలంలో గల మద్యం షాపు పరిసర ప్రాంతాలు, దాబాలు , హొటల్స్ మీద దాడులు జరిపి అక్రమంగా మద్యం తాపుతున్న హొటల్ యజమానులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మద్యం షాపు లైసెన్స్ దార్లకు రూల్స్ కు విరుద్ధంగా మద్యం విక్రయాలు కొనసాగించినచో కఠిన చర్యలు తప్పన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉమా మనోహర్ రాజు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం : ఎంఈఓ



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు 594 విద్యార్థుల నుండి 600 మంది దాకా విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఎంఈఓ నరసింహరాజు తెలియజేశారు.ఈసందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ టెన్త్ పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లన్ని సంసిద్ధం చేసినట్లు తెలియజేశారు. విద్యార్థుల కోసం శింగనమల మండల కేంద్రంలో మూడు పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేశామని తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ పాఠశాలలో పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలియజేశారు. టెన్త్ విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచామని తెలియజేశారు.

# అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ



మడకశిర మేజర్ న్యూస్: పట్టణ పరిధిలోని మార్కెట్ మార్కెట్ యార్డ్ లో నిన్న జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని ఆదివారం మార్కెట్ యార్డ్ అధికారులతో కలసి తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ఈ అగ్ని ప్రమా దానికి కారణమైన బాధ్యులను వెంటనే గుర్తించాలని అధికారులకు ఆయన సూచించారు. అనంతరం. అగ్ని ప్రమాదంలో పైపుల విలువ సుమారు రెండు కోట్ల రూపాయలని, అదేవిధంగా నిల్వ ఉంచిన షెడ్ విలువ 30 లక్షల రూపాయల విలువ ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అగ్ని ప్రమాదం నుండి పక్కనే ఉన్న మైనార్టీ కాలనీ ప్రజలకు ఎటువంటి నష్టం కలగకుండా సకాలంలో మంటలను అదుపు చేసినందుకు అగ్నిమాపక సిబ్బందికి, అదేవిధంగా పోలీస్ సిబ్బందికి తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏడి ఎమ్ నరసింహమూర్తి,డీ ఈ ఈ రఘునాథ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తార్ సాబ్, క్లస్టర్ ఇంఛార్జి నాగరాజు,కౌన్సిలర్లు ఉమా శంకర్, హనుమంతు, ప్రధాన కార్యదర్శులు రంగే గౌడ్, పుల్లయ్య, తెలుగు యువత తిమ్మరాజు, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, దాదు, మీడియా కోఆర్డినేటర్ రవి, డీలర్లు, యూనిట్ , బూత్ ఇన్చార్జులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రుని సేవలో భక్తులకు వైద్యం కరువు

**– అనుమతి లేదు బయటికి వెళ్లి వైద్యం చేయండి – పురావస్తు సహాయకుని అత్యుత్సాహం**

**– మండిపడుతున్న యాత్రికులు పర్యాటకులు**



లేపాక్షి, మేజర్ న్యూస్: నిబంధనలకు విరుద్ధంగా దేవాలయంలో వైద్య సేవలు చేయ దానికి మేము ఒప్పుకోము.. వెంటనే బయటికి వెళ్లి మీ వైద్యం మీరు చేయండి అంటూ వైద్య సిబ్బందిని పురావస్తు సహాయకుడు రాము అత్యుత్సాహం ప్రదర్శించడంతో వారు చేసేదేమీ లేక నిర్వహించాల్సిన వైద్య శిబిరం ను అర్ధాంతరంగా నిలిపివేశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా వీరభద్ర స్వామి దేవాలయానికి శని, ఆదివారం రోజుల్లో పెద్ద ఎత్తున భక్తులో పర్యటకుల రావడంతో ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా అధికారుల దృష్టికి వైద్య సేవలు అందించాలని చైర్మన్ కరణం రమా నందన్ అధికారులు కోరారు. దీనిపై స్పందించిన జిల్లా వైద్య శాఖ అధికారులు వారంలో రెండు రోజులు ప్రత్యేక మెడికల్ క్యాంపు దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. క్రమం తప్పకుండా ప్రతి శనివారం, ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహిస్తూ వచ్చే పర్యాటకులు యాత్రికులకు ఎలాంటి వైద్య ఇబ్బందులు కలగకుండా సేవలు అందిస్తూ వచ్చారు. అయితే గత శనివారం వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో పురావస్తు సహాయకుడు రాము మెడికల్ క్యాంపు వద్దకు వచ్చి వెంటనే మీరు బయటకు వెళ్లాలని ఎలాంటి అనుమ తులు లేకుండా పురావస్తు పరిధిలో వైద్య సేవలు చేయడం మా చట్టానికి విరుద్ధంగా ఉన్నాయని వారిపై ఆగ్రహించ డంతో వైద్య సిబ్బంది ఆవేదనకు గురై అక్కడి నుండి బయటికి వెళ్లిపోయారు. అయితే ఆలయానికి వచ్చే యాత్రికులు పర్యాటకులకు సేవలు అందించే క్యాంపు లేకపోవడంతో భక్తులు యాత్రికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం మెడికల్ క్యాంపు నిర్వహించవద్దని నోటీసులు కూడా ఇవ్వలేదని ఆశాక సిబ్బంది తెలుపుతున్నారు. ఆలయావరణంలో ఎలాంటి కనీస తాత్కాలిక నిర్మాణాలు లేకుండా చెట్టు కింద వైద్య సేవలు నిర్వహిస్తే తప్పేముందని ఇతర రాష్ట్రాలు ఇతర దేశాల నుండి వచ్చే భక్తులకు ఈ దేవాలయంలో వైద్య సేవలు అవసరమన్నారు. మరి గుడిలో ఉన్న రాము అడ్డుకుం టున్నారా లేక ఆ శాఖ నుండి ఆదేశాలు ఏమైనా వచ్చాయన్నది అర్థం కాని విషయం. సేవ చేసే వారికే చోటు లేదంటే వీరభద్రుని ఆలయంలో ఇష్టారాజ్యం గా శిల్పకళా సంపద ఉన్నచోట ప్రీ వెడ్డింగ్ షూట్ లో ఎంగేజ్మెంట్ సీరియల్ సినీ షూటింగులకు ఈ సహాయకుడు ఎలా అనుమతిచ్చారు అన్నది లేపాక్షిలో చర్చనీయాంశంగా మారింది మారింది.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

నల్లచెరువు,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శమని. ఆయన కృషితోనే తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, ఆయన త్యాగం చిరస్మర ణీయమని కొనియాడారు. అమరజీవి ఆశయ సాధన కోసం అందరూ పునరంకితమవుదా మని, వారి బాటలో ముందుకు నడిచి మెరుగైన సమాజం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏవో రామకృష్ణ, ఈ ఓ ఆర్ డి శకుంతల, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ స్రవంతి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ కవిత, వ్యవసాయ అధికారిని భారతి, వైద్యాధికారి కల్పనా రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ మున్నీసా, ఏపిఎం రమణప్ప, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేడు లేపాక్షి సంత, బస్టాండ్ ఫీజు వేలం పాట

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి గ్రామ పంచాయతీ వారాంతపు సంత ,బస్టాండ్ ఫీజు వసూలు కు గాను నేడు (సోమవారం) గ్రామ పంచాయతీ కార్యాలయం నందు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రమేష్ తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు వారాంతపు సంతకు 30 వేల రూపాయలు, బస్టాండ్ ఫీజు వసూలు కు గాను వేలంలో పాల్గొనదలచిన వారు రెండు లక్షల రూపాయల నగదును డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనవలసిందిగా కోరారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నారాయణస్వామి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు భాస్కర్ నాయుడు జిల్లా ఉపాధ్యక్షుడిగా నారాయణ స్వామి నియమిస్తున్నట్లు తెలియజేశారు జిల్లా ఉపాధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించిన నారాయణస్వామి మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన భాస్కర్ నాయుడుకు హృదయపూర్వక నమస్కారాలు పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తానని అలాగే శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రజలకు సంబంధించిన న్యాయపరమైన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని నారాయణస్వామి తెలియజేశారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ప్రభుత్వం కృషి

## – నిరంతర విద్యుత్ సరఫరాతో వ్యవసాయం, చిన్నతరహా పరిశ్రమలకు ఆర్థిక స్వావలంబన – మంత్రి సత్యకుమార్ యాదవ్

**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యుత్ వృద్ధి కార్యక్రమాల్లో మరో కీలక ముందడుగుగా, ధర్మవరంలోని అప్పరచెర్వు గ్రామంలో కొత్తగా 11%ఖు% 24/7 ఫీడర్‌ను ఆదివారం మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ సత్య కుమార్ గారు మాట్లాడుతూ, కింద రూ. 1.62 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్ ద్వారా అప్పరచెర్వు, చెన్నరాయపట్నం జ్వలపురం గ్రామాలకు నిరంతర త్రీ-ఫేజ్ విద్యుత్తి సరఫరా అందించబడుతుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్



ద్వారా 590 మంది వినియోగదారులకు లాభం చేకూరుతుందని చెప్పారు. వ్యవసాయం, చిన్నతరహా పరిశ్రమలు మరియు గృహ వినియోగదారులకు నిరంతర విద్యుత్తి లభించడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని. గ్రామీణ విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, పథకం ద్వారా మరిన్ని గ్రామాలకు విద్యుత్ అభివృద్ధి కొనసాగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో స్వర్ణలత, ఎస్ఈ బాల సురేంద్ర, ఏఈ శివయ్య, జడ్పిటిసి కోటి సుధా, కోటి బాబు, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, షాకే ఓబులేష్, బిజెపి మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్, మాజీ కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, వరిమడుగు, ఆకులేటి మల్లికార్జున, అమర్నాథ్ రెడ్డి, దంపెట్ల తాతయ్య, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, కుంచపు నరప్పా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లు : ఎస్పీ

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్న పదోతరగతి పరీక్షలకు పోలీస్ శాఖ పకడ్బంధీగా ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ... పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన పోలీస్ ఏర్పాట్లు చేపట్టమన్నారు. ఈనెల 17 , సోమవారం నుండి ఏప్రిల్ 1 వరకూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉ.9.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.45గం.ల వరకూ పరీక్షలు జరుగుతాయని, పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ అమలు పరచడం జరిగిందిని, పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్సు,నెట్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 104 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు జరుగుతాయని ప్రతి సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



పరీక్షా కేంద్రాలవద్ద గుంపులు గుంపులుగా ఉండరాదని, సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు రాయ డం కోసం వచ్చే విద్యార్థులకు జాగ్రత్తగా ప్రయాణం చేసి పరీక్ష కేంద్రాలకు చేరుకో వాలని, వేసవి ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల పరీక్ష కేంద్రాల్లో మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి సౌకర్యాలను కల్పించే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు.పరీక్షా కేంద్రాలకు సమీపాన ఉన్న జీరాక్సు సెంటర్లను పరీక్షల సమయం లో మూసి వేయాలని ఎస్పీ సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువం టి ఎలక్ట్రా నిక్ పరికరాలకు అనుమతి లేదని, సెల్‌ఫోన్లు తీసుకురా కూడదని స్పష్టం చేశారు. పరీక్షలను కద్బందీగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టామన్నారు.

# హెూలీ ముసుగులో 'కామ'కేళి..

## – ఏ విలువల కోసం... ఈ చదువుల ప్రస్థానం? – గురువుల లైంగిక చేష్టలకు ముకుతాడు వేసేదెవరు?

## – అమృతవల్లి మహిళా డిగ్రీ కాలేజీ ఘటన నేర్పిన పాఠం ఏంటి? – పోలీస్, విద్యాధికారుల నియంత్రణ చర్యలు నిల్

## – చదువుల దేవాలయాల్లో చిల్లర చేష్టలపై సర్వత్రా విమర్శలు

**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** విద్యాలయాలంటే.. ఆధునిక దేవాలయాలే. అక్కడ పాఠాలు చెప్పాల్సిన గురువులు.. కామాంధులుగా మారి విద్యార్థినుల జీవితాలతో 'ఆట'లాడుతున్నారు. హెూలీ సంబరాల ముసుగులో కామ కేళి సాగిస్తు న్నారు. దీంతో 'రంగుల' విష వలయంలో చిక్కుకుని ఆడపిల్లలు ఊపిరాడక రోజూ భయ భయంగా కళాశాల ప్రాంగణాల్లోకి అడుగుపెడు తున్నారు. రెం డు రోజుల క్రితం జిల్లాలోని కదిరి పట్టణంలో గల అమృతవల్లి మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన అమానుష ఘటనే ఇందుకు ప్రత్యక్ష 'సాక్ష్యంగా' నిలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా విద్యాలయాల్లో తరచూ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నా... విద్యాధికారులు, పోలీసులు తూతూ మంత్రంగా చర్యలు చేపడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. డిగ్రీ కళాశాలపై అందులోనూ మహిళా డిగ్రీ కళాశాలల్లో నెలకొన్న పరిస్థితులపై విశ్వవిద్యాలయ అధికారులు, జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి పెట్టకపోవడం వల్లే ఈ దుస్థితి దాపురించిందని విద్యావేత్తలు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతు న్నారు. హెూలీ పండుగ సందర్భంగా అమృతవల్లి కళాశాల యాజమాన్యం సెలవు ఇవ్వలేదు.. పైగా కళాశాల ప్రిన్సిపల్ వెంకటపతి ప్రత్యేకంగా విద్యార్థినులను హెూలీ సంబరాల పేరుతో కళాశాలకు రప్పిం చుకుని ఎలాంటి లైంగిక చేష్టలకు పాల్పడ్డారో... సామాజిక మాధ్యమాల్లో వీక్షించిన తల్లిదండ్రులు నివ్వెరపోయారు. పవిత్రమైన





దేవాలయంగా చూసుకోవలసిన కళాశాలలో క్రింది స్థాయి సిబ్బంది తప్పు చేస్తే దండించాల్సిన ప్రిన్సిపల్ సారే.. ఇంత విచ్చలవిడిగా ఆడపిల్లలపై చిల్లర చేష్టలకు పాల్పడడంతో సమాజంలోని అన్ని వర్గాలూ ముక్కున వేలేసుకున్నాయి. ఇంత జరిగినా... జిల్లా పోలీసు, విద్యాశాఖ అధికారులు మాత్రం... ఇది పెద్దగా పరిగణనలోకి తీసుకోవలసి న అంశమే కాదన్నట్లు వ్యవహరిస్తుండడం





శోచనీయం. కేవలం ఇందుకు బాద్యుడైన కళాశాల ప్రిన్సిపాల్ ను అరెస్టు చేసి రిమాండుకు పంపి చేతులు దులుపుకున్నారు. ఈ నేపథ్యంలోనే తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి అనేక ప్రశ్నలు వెలువెత్తుతున్నాయి. తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడంతోనే పోలీసు, విద్యాశాఖ అధికారుల బాధ్యత ముగిసిపోయిందా? అసలు ఎన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినుల లైంగిక వేధింపులపై ఫిర్యాదు బాక్సులు ఉన్నాయి? ఎన్ని విద్యాలయాల్లో మహిళా సిబ్బంది, ఆడపిల్లలపై వేధింపులు జరిగితే విచారణ కమిటీలు ఉన్నాయి? ఎన్నిచోట్ల నైతిక విలువల పాఠాలు బోధిస్తున్నారు? ఎంతమంది కామాంధులైన గురువులపై కఠిన చర్యలు తీసుకున్నారు? ఏ విలువల కోసం...ఈ విద్యా ప్రస్థానం? అని వారు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విద్యా, పోలీసు శాఖల అధికారులు ఇలాంటి అమానవీయ ఘటనలను సీరియస్ గా తీసుకుని ఆయా కళాశాలల్లో పరిస్థితిని సమీక్షించి ఎప్పటికప్పుడు నియంత్రణ చర్యలు చేపట్టాల్సి ఉంది.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి




# ఘనంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

## – ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహెూన్నత వ్యక్తి. శ్రీ పొట్టి శ్రీరాములు అని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. ఆదివారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో, శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.రత్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆంధ్రుల కొసం అహర్నిశలు శ్రమించి ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన శ్రీ పొట్టిశ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో పదిలంగా నిలిచిందన్నారు. పొట్టి శ్రీరాములు జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు , ఆర్, మహేష్ ఇతర పోలీసు అధికారులు, ఏ ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సివి జార్జ్ పదవి
# విరమణ సభ..

### గత 26 సంవత్సరాలుగా వందలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దిన గురువు...

**ఉపాధ్యా నాయకుడిగా విశేష పోరాట ప్రస్థానం...**

**జార్జ్ సేవలను కొనియాడిన పలువురు ఉపాధ్యాయులు, జిల్లా ప్రముఖులు...**

**ఆత్మీయ ఆలింగనాలు... ఘన సత్కారాలు..**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** గత 26 సంవత్సరాలుగా వందలాదిమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ఉద్యోగ విరమణ చేస్తున్న సి.వి జార్జ్ పదవి విరమణ సభ ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్లో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ వి రమణయ్య, జిల్లా కార్యదర్శి పురుషోత్తం, కార్య నిర్వహణ అధికారి, పౌల్ థామస్ ట్రస్ట్ చైర్మన్ కరుణాకర్ పాల్, ప్రజాసైన్స్ వేదిక అధ్యక్షులు సురేష్ బాబు, తిరుమల ఎంఈఓ నాగరత్నమ్మ, ఎంపీడీవో సాల్మన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు సివి జార్జ్ సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ ఉద్యమంలో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి హోదాల్లో పనిచేసిన ఆయన ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పట్ల ఎంతో అంకితభావం చిత్తశుద్ధితో ఉత్తమ సేవలు అందించి ఉపాధ్యాయుల మన్ననలు పొందారు. ఆయన అందించిన విశేష సేవలను కొనియాడుతూ... దుశాలువాలతో పుష్పగుచాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అభిలాషించారు. తన 26 ఏళ్ల ఉద్యోగ ప్రస్థానంలో తనకు అన్ని విధాలుగా సహకరించిన ఉపాధ్యాయులకు, డిటిఎఫ్ జిల్లా రాష్ట్ర కార్యవర్గానికి, ఉన్నతాధికారులకు, తనకు ఎంతో ఇష్టమైన విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంఈఓ గురు ప్రసాద్, ఎంఈఓ నివేద, ఏపీటీఎఫ్ పూర్వ నాయకులు నరసింహులు, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సిరాజుద్దీన్, పాతిరెడ్డి, ఆర్ ఇ ఎఫ్ రామచంద్ర, రమణారెడ్డి, పి ఎస్ హెచ్ ఎన్ ప్రెసిడెంట్ గోవింద్ రెడ్డి, వాల్మీకి సంఘం అధ్యక్షులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అరటి రైతులను
# దళారుల నుండి కాపాడండి

### ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా కళ్యాణదుర్గం, బెలుగుప్ప, పుట్లూరు, తాడిపత్రి, యల్లనూరు వివిధ మండలలో ఉన్న అరటి రైతుల సమస్యలను పరిష్కరించాలని అరటి రైతులను దళారుల నుండి కాపాడ లని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆరటీ రైతుల పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉంది, ఒక్కోక రైతు ఎకరా, రెండు ఎకరాలు ఉంటే ఇంకా కొంత భూమిని కౌలుకు తీసుకొని ఆరుగాలం శ్రమించి కష్టపడి భూములకు పశువుల ఎరువులు.
వేసి దుక్కి దున్ని ప్రైవేట్ షాపులు నుంచి అధిక ధరలకు డ్రిప్పు పరికరాలు, మందులు, ఎరువులు వేసి అరటి మొక్కలు నాటుకొని లక్షల రూపాయలు అప్పులు చేసి పంటల సాగు చేసి గిట్టుబాటు ధర కోసము ఎదురు చూస్తుంటే అరటి కోనుగోలు చేసే కంపెనీలతో దళారులు కుమ్మక్కై ధరలు అమాంతంగా తగ్గించేస్తున్నారు. గత 15 రోజుల క్రింద టన్ను అరటి ధర 27వేల రూపాయలు వుంటే ఇప్పుడు ప్రస్తుతం రూ. 14వేలు, రూ. 15వేలకు ధర పడిపోయింది. రైతులు కన్నీటి గాధ అంతా ఇంతా కాదు, ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి. అందుకోసం ప్రభుత్వం వారు దళారుల పైన దళారి వ్యవస్థ పైన కఠిన చర్యలు తీసుకొని అరటి రైతులను అదుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నామని, నేరుగా కంపెనీ వాళ్ళే అరటితోట దగ్గరికి వచ్చే రైతులతో రూ. 25వేల, నుండి రూ. 26వేలతో కొనుగోలు చేస్తే రైతులు పెట్టిన పెట్టుబడి వచ్చి అంతో ఇంతో లాభం వచ్చే పరిస్థితి ఉంది. అందుకోసం ప్రభుత్వము వారు తక్షణమే దళారి వ్యవస్థ పైన కఠిన చర్యలు తీసుకోని అరటి రైతులను ఆదుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసిందన్నారు.



## 20 వసంతాలు పూర్తి చేసుకున్న
# మైత్రియు ఎలక్ట్రికల్స్ సంస్థ

### - ఫాల్కన్ కంపెనీ ఆధ్వర్యంలో మెకానిక్ మీట్

**తాడిపత్రి మేజర్ న్యూస్:** 20 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మైత్రేయ ఎలక్ట్రికల్స్ సమస్త వెన్నపూస మల్లికార్జున్ రెడ్డి, రమేష్ రెడ్డి, రామాంజనేయులు రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని రవితేజ ఫంక్షన్ హాల్ నందు ఫాల్కన్ కంపెనీ వారు ఆదివారం మెకానిక్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫాల్కన్ కంపెనీ ప్రతినిధులు నల్లపాటి బసంత్, ఫాల్కన్ కేబుల్స్ డైరెక్టర్ పరాస్ సింగల, ఫాల్కన్ కేబుల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కేయూర్, ఫాల్కన్ పైప్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ విశాల్, ఏపీ, తెలంగాణ ఫాల్కన్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ జీ.వి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మెకానికులతో మాట్లాడుతూ ఫాల్కన్ కంపెనీ మోటార్ల పనితీరు, కేబుల్స్, పైప్స్, హౌస్ వైరింగ్, వైన్డింగ్ వైర్స్, స్పేర్ పార్ట్స్ వీటి నాణ్యత, పనితీరుపై అవగాహన కల్పించారు. గత 20సం,నుండి మైత్రేయ ఎలక్ట్రికల్స్ దుకాణం ఆధ్వర్యంలో ఫాల్కన్ పంప్స్ కుఇంత ఆదరణ తీసుకురావడం తో ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మైత్రేయ ఎలక్ట్రికల్స్ ప్రతినిధులను ఫాల్కన్ కంపెనీ ప్రతినిధులు ఘనంగా సన్మానించి ఫాల్కన్ కంపెనీ మేమెంటో అందజేశారు. అనంతరం మైత్రయ ఎలక్ట్రికల్స్ ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెకానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమృతవల్లి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరెస్ట్ : పట్టణ సీఐ



**కదిరి, టౌన్ మేజర్ న్యూస్ :** ఈనెల 14న పట్టణంలోని అమృతవల్లి మహిళ డిగ్రీ కళాశాల లో హెూలీ పండుగ పేరుతో ప్రిన్సిపాల్ విద్యార్థినులపై భౌతికంగా తాకుతూ, అసభ్యకరంగా ప్రవర్తించిన విషయం వాట్సాప్ లో వైరల్ కావడంతో సదరు ప్రిన్సిపాల్ వెంకటపతి పై పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తులో భాగంగా ఆదివారం ప్రిన్సిపాల్ వెంకట పతిని హిందూపురం రోడ్డులోని బస్టాండ్ వద్ద అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. అనంతరం ముద్దాయిని కదిరి ఇన్చార్జి మై స్టేట్ పుట్టపర్తి వారి వద్ద హాజరుపరచగా ముద్దాయికి ఈనెల 28వ తేదీ వరకు రిమాండ్ విధించగా, కదిరి సబ్ జైలు కు తరలించినట్లు సిఐ పేర్కొన్నారు.

## పది పరీక్ష కేంద్రాల వద్ద గట్టిగా బందోబస్తు చర్యలు : ఎస్సై నరసింహుడు

**తలుపుల, మేజర్ న్యూస్ :** నేటి నుండి ఈ నెల 31వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై నరసింహుడు తెలిపారు. పరీక్ష జరిగే కేంద్రం వద్ద 144,(163) బి ఎన్ హెచ్ ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల ఎవరైనా గుమికూడిన చట్టప రమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఎస్ఐ ఆదేశించారు.



## మానవ హక్కులు సంఘం రాయదుర్గం అధ్యక్షులుగా ఓబులేష్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రపంచ మానవ హక్కుల సంఘం రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులుగా ఓబులేసును నియమించినట్లు ఆయన ఓ ప్రకటనలో తెలియజేశారు. ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం వ్యవస్థాపకులు మరియు నేషనల్ చైర్మన్ కాసుల కోనయ్య ఆదేశాల మేరకు స్టేట్ చైర్మన్ బివి గణేష్ వారి ఆధ్వర్యంలో ఆర్ ఓబులేష్ ని రాయదుర్గం నియోజకవర్గ చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ పెద్దలు కాసుల కోనయ్య నా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాయదుర్గ నియోజకవర్గంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు మానవ హక్కులకు ఎలాంటి భంగం కలిగిన వారికి అండగా ఉంటూ న్యాయపోరాటం చేస్తామని తెలిపారు.

# పేదలకు దుస్తుల పంపిణీ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి చేతుల మీదగా పేదలకు సేకరించిన దుస్తులను అలాగే 8 రకాల వస్తువులు అందించారు శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆదర్శనగర్ లోని గుడిసెలలో ఉన్న పేద కుటుంబాలకు నిర్మలమురళి దుస్తులను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ సేవ అనేది సమాజానికి ప్రజలకి ఉపయోగపడేలా ఉండాలన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. త్యాగమనేది సేవకు స్పూర్తిగా ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కాబట్టి సమాజంలో ప్రతి ఒక్కరూ అవసరంలో ఉన్న పేదలకు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని కోరారు. సేకరించిన వస్తువులను దుస్తులను లేనివారికి పంచాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

### వైద్య శిబిరంలో దగ్గరుండి సేవలందిస్తున్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ నాగేంద్ర నాయక్



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలో శ్రీమత్ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రం తో పాటు కర్ణాటక రాష్ట్రానికి చెందిన స్వామి వారి భక్తులు, ఇలవేల్పులు ప్రతిరోజు వేల సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుంది. ప్రయాణ సమయంలో భక్తులు పడుతున్న ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు ఉన్న వారి కోసం స్వామి వారి ఆలయ సమీపాన ఉచిత వైద్య శిబిరాన్ని కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా వైద్య శిబిరంలో ప్రతిరోజు డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ నాగేంద్ర నాయక్ పాల్గొని, వైద్య శిబిరాన్ని పర్యవేక్షించ డంతోపాటు స్వామి వారి భక్తులకు స్వయంగా వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నాయని భక్తులు వడదెబ్బ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న రీతిలో వైద్యుల తో పాటు డిప్యూటీ డిఎంహెచ్ వో పాల్గొంటూ వైద్య సేవలు అందిస్తున్నారు. స్వామి వారి భక్తులకు వారం రోజులకు పైగా వైద్య సేవలు అందిస్తుండటం తో పట్టణవాసులు స్వామి వారి భక్తులు డిప్యూటీ డిఎంహెచ్వోను అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



నాటు సారా తయారీ,

# విక్రయించిన కఠిన చర్యలు

తలుపుల, మేజర్ న్యూస్ :

నాటుసారా ప్రాణాలకు హానికరమని నాటు సారా తయారు చేసిన, సేవించి నా , అమ్మకం జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ప్రొబేషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని వేపులపల్లి, కుర్లి , చంద్రనాయక్ తండ, గాండ్లపెంట మండలం చెరువు ముందర తండా, కదిరి మండలం మొరవతాండలలో జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సారా నిర్మూలన.. నవ సమాజం నిర్మాణమే ధ్యేయంగా తమ వంతు కృషి చేయా లని గ్రామ ప్రజల సమక్షంలో నాటు సారా తయారీ అమ్మకాలు చేసే వారిపై ఇక తయారు చేయమని గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఆపై కళాజాత బృందాల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, కదిరి ఎక్సైజ్ ఎస్సైలు శ్రీధర్, దత్తాత్రేయ, సిబ్బంది, సర్పంచులు వీఆర్వోలు, కళాజాత బృందం సభ్యులు లక్ష్మీ ప్రసన్న, ఉత్తప్ప స్వామి, చందు నాయక్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన కమ్యూనిస్టులు

నోరు అదుపులో ఉంచుకోవాలి... సిపిఐ




ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :

కమ్యూనిస్టులు ఎప్పుడూ ప్రజల పక్షాన తమ వానిని వినిపిస్తూ, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారు. అలాంటి వారిని గౌరవించాల్సింది పోయి, అగౌరవంగా మాట్లాడటం ఏమిటని సిపిఐ నాయకులు ప్రశ్నించారు. ఆది వారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి, ఆంజనేయులు, మండల కార్యదర్శి, చలపతి, మహిళా సమాఖ్య నాయకురాలు రత్న బాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పసుపులేటి రమేష్ బాబు అనే మోసపూరిత వ్యక్తి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి వేమయ్య లను ఫేస్బుక్ వేదికగా విమర్శించడం సరికా దని వారు హెచ్చరించారు. ముదిగుబ్బ మండలం లో గిరిజనులకు సంబంధించిన భూములకు సంబంధించి గిరిజనులు సిపిఐ రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లారు.

ఆ సమస్య పై వారు అక్కడికి వెళ్లి గిరిజనుల భూమి సమస్య గురించి అడిగి తెలుసుకుని వారికి న్యాయం చేయాలని వారి పక్షాన నిలబడ్డారు. అలాంటి వారిని అభినందించాల్సింది పోయి అగౌరవంగా పోస్టులు పెట్టడం నీ మూర?త్వానికి నిదర్శనం అన్నారు. గతంలో మీరు ఈ ప్రాంతంలో ఏమి మోసాలు, మీ పైన ఎన్ని కేసులు ఉన్నాయో అందరికీ తెలుసని, అంతేకానీ కమ్యూనిస్టులను అగౌరవపరిచే విధంగా భవిష్యత్తులో ప్రవర్తిస్తే నీపై మేము కూడా అదేవిధంగా స్పందిస్తామని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల వారికి సిపిఐ పార్టీ నిత్యము అండ గా ఉంటుందని తెలుసుకో అని హితవు పలికారు. ఇప్పటికైనా సిపిఐ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, రమణ, రవి తో పాటు పలువురు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం

# రాష్ట్రం ఎప్పటికీ మరువదు

**అమరజీవి జయంతి కార్యక్రమంలో టిడిపి నాయకులు**

**అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం**

**రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని రాష్ట్రం ఎప్పటికీ మరువదని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పలు విభాగాలకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే వారంతా ఒక రాష్ట్రంలో ఉండాలని.. అమరజీవి ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఆయన ఆయన అకుంఠిత దీక్ష రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. పొట్టి శ్రీరాములు త్యాగాలను నేటి తరానికి తెలియ చెప్పేలా ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి యువ నాయకుడు సుందర్, కార్పొరేటర్ బాలాంజినేయులు, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, టీడీపీ ఆర్యవైశ్య నాయకులు తాటి మధు, ఏటూరి మహేష్, కురిడి వెంకటేష్, విజయ్, నాగేంద్ర, కృష్ణం రఘు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహా, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుద్దీన్, టిడిపి మైనార్టీ విభాగ జిల్లా అధికార ప్రతినిధి జెఎం భాష, మైనార్టీ నాయకుడు రఫీ, టిడిపి నాయకులు వడ్డే వెంకటేష్, పణి తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి పది పబ్లిక్ పరీక్షలు ప్రారంభం.

**- విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాయాలి**

**- ఎంఇఓ శ్రీనివాస్ భాస్కర్**



మడకశిర, మేజర్ న్యూస్ : నేటి నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతాయని ఎంఇఓ ఎం. శ్రీనివాస్ భాస్కరన్ తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాసే ప్రతి విద్యార్థులు తప్పకుండా పలు జాగ్రత్తలను పాటించి ప్రశాంత వాతావర ణం లో పబ్లిక్ పరీక్షలు రాయాలన్నారు. హాల్ టికెట్ లో తప్పులు కనబడితే విద్యార్థులు ఎచ్ఎం దృష్టికి తీసుకెళ్లాలని విద్యార్థులకు ఆయన సూచించారు. విద్యార్థులు .ఉదయం 8గంటలకు పరీక్ష కేంద్రం వద్దకు చేరుకొని తమకు కేటాయించిన బెంచిలో కూర్చోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పరీక్ష సమయాలలో పలు జాగ్రత్తలను పాటిస్తూ, పరీక్షలు బాగా రాసి తల్లి తండ్రులకు,పాఠశాలకు మంచి గౌరవ ప్రతిష్టలు తీసుకొచ్చి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎంఇఓ శ్రీనివాస్ భాస్కర్ విద్యార్థులకు సూచించారు.

# 19నుంచి ఇఏపిసిఇటి కోచింగ్ ప్రారంభం..

**- శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి.**



మడకశిర, మేజర్ న్యూస్: మార్చి 19 బుధవారం నుంచి ఇఏపిసిఇటి షాట్ టర్మ్ కోచింగ్ నిర్వహించనున్నట్లు వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, మడకశిర పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో తమ కళాశాల విద్యార్థులకు అదేవిధంగా ఇతర కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు కూడా అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రణాళిక బద్ధమైన టైం టేబుల్, ప్రతి రోజు పరీక్షలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కోచింగ్ కు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ సౌకర్యం కల్పిస్తామన్నారు. బాలికలు, బాలురు కు ప్రత్యేకంగా హాస్టల్ వసతి ఉందన్నారు. మంచి నైపుణ్యం, అనుభవం కలిగిన అధ్యాపక బృందం వారిచే ఇ ఏ పి సి ఇ టి షార్ట్ టర్మ్ కోచింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి వివరించారు. మరి%శీ%త సమాచారం కోసం మడకశిర పట్టణంలోని పావగడ రోడ్డులోగల శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలోని నంబర్లుకు 9441869865,9440909510 ఫోన్ ద్వారా సంప్రదించాల్సిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

ఎస్సీ, ఎస్టీలకు ద్రోహం చేసింది

# మాజీ సీఎం వైఎస్ జగనే

**దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గత వైసిపి ఐదేళ్ల పాలనలో ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసి, సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి తీరని ద్రోహం చేసింది మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న 27 రకాల సంక్షేమ పథకాలను రద్దు చేసి, కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా ఈ వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తే, అప్పటి వైసిపి ప్రభుత్వ ఎమ్మెల్యే ,ఎంపీలు ఒక్కరు కూడా అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రశ్నించలేదని విమర్శించారు. భూమి కొనుగోలు పథకాన్ని, అంబేద్కర్ విదేశీ విద్య దీవెన పేరు తొలగింపు, ఏపీ స్టడీ సర్కిల్ ,అంబేద్కర్ స్టడీ సర్కిల్ రద్దు, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని రద్దు చేసి ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యను అందకుండా చేశారని విమర్శించారు. కులాంతర వివాహాల ప్రోత్సాహకాలను వైయస్ జగన్ రద్దు చేశారని, ఉద్యోగుల స్టడీ లీవ్ పూర్వ పరిస్థితిని మార్పు వేయడం, ఎస్సీ ఎస్టీ అసైన్డ్ భూముల లాక్కోని ఇళ్ల స్థలాల కేటాయింపు, ఇల నిర్మాణంలో ఎస్సీలకు అదనపు సాయం నగదు నిలిపివేత, బ్యాంకు బుక్ స్కీమ్ రద్దు, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా నిర్లక్ష్యం వహించడం, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు, అమరావతి రాజధాని నిర్వీర్యం చేశారని, అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్కిల్ డెవలప్మెంట్ పథకాన్ని రద్దు చేశారని, సాంఘిక సంక్షేమ వసతి గృహాల ను కుదింపు చేశారని విమర్శించారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో ఎస్సీ ,ఎస్టీలు 2,747 మంది హత్యకు గురయ్యారని, దీనికి వైఎస్ జగన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## ప్యాడ్స్, పెన్నులు పంపిణీ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రం బీసీ హాస్టల్ 10 తరగతి విద్యార్థులకు నారాయణ స్వామి సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం అట్టలు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. భవిష్యత్తులో మండల కేంద్ర పరిధిలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టబోతున్నామని ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ ఆంజనేయులు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం ఆనందంగా ఉన్నదని, అలాగే 10 విద్యార్థులకు ఎలాంటి భయాందోళన, ఒడిదుడుకులు లేకుండా ధైర్యంగా పరీక్ష రాయాలని, భవిష్యత్తుకి ఇది పునాది లాంటిదని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నరసింహులు, చంద్రశేఖర్, కిరణ్ కుమార్, హాస్టల్ సిబ్బంది వెంకట్ రెడ్డి, బికారి పాల్గొన్నారు.

# కళింగర పంట రైతు విలవిల

**- నాసిరకం విత్తనాలతో రైతుకు మోసం - 30 టన్నుల దిగుబడి కోల్పోయాం**
**- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతు శంకరయ్య**



కూడేరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మరుట్ల ఒకటవ కాలనీలో రైతు గొల్ల శంకరయ్య కళింగర పంటతో తీవ్రంగా నష్ట పోయినట్లు రైతు వాపోయారు. పంట వేసిన సమయంలో రైతుకు నాసిరకం విత్తనాలు అంటగట్టినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనం ఏజెన్సీ వారు కావాలనే కక్షగట్టి రైతును నట్టేట ముంచినట్లు ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే రైతును రైతు కుటుంబాన్ని విజ్ఞప్తి చేశారు. తన భూమిలో కలింగర పంట సాగు చేశానన్నారు. సుమారు 43 రోజుల వయస్సు ఉన్న కలింగర పంట కావడం విశేషం. బి ఎ ఎస్ ఎఫ్ మ్యాక్స్ అనే కంపెనీ విత్తనాన్ని అడగగా పీహెచ్ఎస్ మ్యాక్స్ ప్లస్ - 84 విత్తనం చాలా మంచిదని, మంచి దిగుబడి వస్తుందని విత్తన ఏజెన్సీ వారు నమ్మప లికి రైతును నట్టేట ముంచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలింగర పంట అధిక దిగుబడి వచ్చి ఉంటే 30 టన్నుల వరకు దిగుబడి వచ్చి ఉండేదని, రైతు మనోవేదన చెందారు. ఈ వేసవికాలంలో 15 రూపాయలు కలింగర కాయ ధర పలికేదన్నారు. కళింగర పంటకు మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో నష్టపోవడం బాధాకరమన్నారు. పంటకు 42 రోజులు వయసు వచ్చిన పూత, కాయలు పడలేదన్నారు. ఒక ఎకరానికి ఒక 1,20,000 పెట్టుబడి పెట్టినట్లు రైతు గొల్ల శంకరయ్య మధన పడుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆ రైతు డిమాండ్ చేశారు. పంట పండగ పోవడానికి నకిలీ విత్తనాలే కారణమని చెప్పారు. ప్రభుత్వము ఆదుకోవాలని రైతు గొల్ల శంకరయ్య విజ్ఞప్తి చేశారు. తనకు జరిగిన నష్టం ఏ రైతుకు జరగకూడదని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఘంటసాల వర్ధంతి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కళాజ్యోతి (ఈసిఆర్ఆర్ సరస్వతి నిలయం) ప్రాంగణము నందు పద్మశ్రీ ఘంటసాల వర్ధంతి వేడుకలు కళాజ్యోతి కార్యదర్శి బాలకొండ రామకృష్ణ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో అత్యధిక వైభవంగా నిర్వహించారు. ఈ వర్ధంతి వేడుకలకు సభ అధ్యక్షులుగా కళాజ్యోతి సంస్థ అధ్యక్షులుగా కుంటిమల నారాయణ కళాజ్యోతి కమిటీ వారు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ గాయకులు బాల కామేశ్వరరావు - హైదరాబాద్ బృందం చే ఘంటసాల పాటల కచేరి అందర్నీ ముక్తులను చేసింది. గాయని గాయకులైన వీరలక్ష్మి - గుంతకల్లు, జ్యోతి - అనంతపురం, బాల కామేశ్వరరావు - హైదరాబాద్ వారు ఆలపించిన ఘంటసాల పాటలు అందరినీ మైమరింపజేశాయి. తదుపరి ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ ప్రస్తుతం కళాజ్యోతి వారు వివిధ సేవా కార్యక్రమాలను చేస్తూ, భారతదేశానికే వన్నెతెచ్చిన ఘంటసాల వర్ధంతి వేడుకలు కళాజ్యోతి ప్రాంగణంలో నిర్వహించడం ధర్మవరం ప్రజల అదృష్టమని తెలిపారు. అభిమానులు, శ్రేయోభిలాషులు, గ్రామం, పట్టణ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకలను విజయవంతం చేయడం సంతోషించదగ్గ విషయమని వారు తెలిపారు. కళాజ్యోతి కళాకారులకు నిలయంగా మారడం, ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం గర్వించదగ్గ విషయమని తెలుపుతూ కళాజ్యోతి కమిటీని వారు అభినందించారు. ఈ వర్ధంతి వేడుకలకు వందల సంఖ్యలో అభిమానులు హాజరై విజయవంతం చేశారు. గాయనీ, గాయకులకుతో పాటు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సింగనమల రామకృష్ణ, సభ్యులు జగ్గా వేణుగోపాల్, పల్లె వేణుగోపాల్, రాంప్రసాద్, మధుసూదన్, పెద్దారెడ్డి, రమేష్ బాబు, రామన్న, పోలా వెంకటనారాయణ, మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పది పరీక్షలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ఉన్న పదవ తరగతి విద్యార్థులకు నేటి నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని ఈ పరీక్షలు రెండు ప్రధాన కేంద్రాలలో నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సెంటర్- ఎ , ఆశ్రమ గిరిజన బాలుర పాఠశాల ను సెంటర్ - బి లో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ఏ సెంటర్ లో 250 మంది విద్యార్థులు, బి- సెంటర్లో 220 మంది విద్యార్థులు పరీక్షల రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో చీఫ్ లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లుగా బాలాజీ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, కిరణ్, నరేష్ లు వ్యవహరించనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రశాంతంగా పది పరీక్షలు నిర్వహించేందుకు పోలీసులు గట్టి చర్యలు చేపట్టనున్నట్లు ఈ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీసులు తెలిపారు. విద్యార్థులు ప్రశాంతంగా ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు పాల్గొనాలని కోరారు.

## మండల సర్వసభ్య సమావేశం మళ్లీ వాయిదా

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రఘునాథ్ గుప్తా నేతృత్వంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం కు ఎంపీపీ రమణారెడ్డి తో సహా ఎనిమిది మంది ఎంపీటీసీలు హాజరు కాకపోవడం తో సర్వ సభ సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో రఘునాథ్ గుప్తా తెలిపారు. వరుసగా రెండవ రోజు కోరం లేకపోవడంతో తదుపరి సమావేశాన్ని పై అధికారుల ఆదేశాల మేరకు ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. మండల రెవెన్యూ అధికారి రవి నాయక్ తో సహా పలు శాఖల అధికారులు హాజరయ్యారు.

# ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగుల కోసం ప్రతి జిల్లాలో ఏపీ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలి

**- ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం డిమాండ్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగుల కోసం ప్రతి జిల్లాలో ఏపీ స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా ఎస్సీ ,ఎస్టీ గెజిటడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వియం రవిశంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్జీవోహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "రాష్ట్రంలో తీవ్రంగా ఉన్న నిరుద్యోగ సమస్య ఎదుర్కొనడానికి ప్రతి జిల్లాలోని హెడ్ క్వార్టర్ లో ఎస్సీ ఎస్టీ నిరుద్యోగుల కోసం స్టడీ సర్కిల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. అనంతపురం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోని అంబేద్కర్ భవన్ లో ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్ ఏర్పాటుచేసి జాతీయ స్థాయిలో ఉన్న సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమించే గ్రూప్ 1, 2 , 3 , 4 ఉద్యోగాల్లో శిక్షణ పొంది ఉన్నతమైన ఉద్యోగాలను అందుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ ఎస్టీ ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా ఉందని, ఎస్సీ ఎస్టీల్లో మరీ ఎక్కువగా ఉందన్నారు . సాఫ్ట్వేర్ రంగంలో కూడా వీరికి అవకాశాలు తక్కువే. వీరికి ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయ్యేవారికి ఏపీ స్టడీ సర్కిల్, హైదరాబాద్ ఉండేది సివిల్ సర్వీసెస్ ఏపీపీఎస్సీ సంబంధించిన గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ గ్రూప్ ఫోర్ సర్వీసులకు మరియు ఇతర జాతీయస్థాయి పరీక్షలైన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ ఐఏఎస్ ,ఐపీఎస్ లకు శిక్షణ ఇచ్చేవారు, అక్కడ కోచింగ్ తీసుకున్న వారు చాలామంది వివిధ స్థాయిలో ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని, బాగా స్థిరపడి సమాజానికి ఉపయోగపడుతున్నారన్నారు.



ప్రస్తుతం ఏపీ లో అలాంటి కోచింగ్ సెంటర్లు - ఒకటి విశాఖపట్నంలో కేవలం సివిల్ సర్వీసెస్ అయినటువంటి ఐఏఎస్ , ఐపీఎస్ ఉద్యోగాల కొరకు మరియు తిరుపతిలో ఒక కోచింగ్ సెంటర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్స్ పరీక్షల కొరకు కోచింగ్ ఇస్తున్నాయని తెలిపారు. ఇవి కూడా రెగ్యులర్ గా ఇవ్వడం లేదు. ప్రస్తుతమున్న నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి పై రెండు కోచింగ్ సెంటర్లు సరిపోవని, ఎస్సీ ఎస్టీలు అభివృద్ధి చెందడానికి విద్య ఒక్కటే పరిష్కారం అన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లా కేంద్రం లో ఒక కోచింగ్ సెంటర్ ను శాశ్వత ప్రాతిపదికన నిర్మించి నిరంతరం ఎస్సీ ఎస్టీ నిరుద్యోగుల కు శిక్షణ ఇచ్చి వారిని జాతీయ రాష్ట్రస్థాయిలో జరిగే పరీక్షలకు ప్రిపేర్ కావడానికి తగిన హాస్టల్ ఫెసిలిటీస్ కూడా కల్పించాలని కోరారు. వీటికోసం అయ్యే ఖర్చు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుండి కొంత శాతం ఖర్చు పెడితే సరిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు బి ఎన్ సుబ్బన్న కూడా పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- ఫోర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సుధాకర్**

గుడిబండ, మేజర్ న్యూస్: మహిళలు అన్నిరంగాల్లో ఆర్థికంగా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఫోర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, స్థానిక మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్ తెలిపారు. గుడిబండ మండలం కరికెర గ్రామం పవిత్ర గ్రామైక్య సంఘాన్ని ఆదివారం కర్ణాటక రాష్ట్రం బళ్ళారి జిల్లా నుండి మహిళ సంఘాల సభ్యులు 80 మంది సందర్శించారు. ఈ సందర్భంగా వారు మహిళల ఆర్థిక స్వావలంబన, మహిళా సంఘాలు,రైతుసంఘాల నిర్వహణ, ఎఫ్‌పిఓ అందించిన సేవలు, మహిళా సంఘాల సభ్యుల,చేపట్టిన ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు సభ్యుల ద్వారా ఆదాయ వ్యయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కరికెర పవిత్ర గ్రామ సంఘం సమావేశమునకు వారు హాజరై గ్రామ సంఘం తీరు తెన్నులు, ఆర్థిక లావాదేవీలు గురించి స్పష్టంగా తెలుసుకున్నారు. రాష్ట్రంలో సెర్ప్ ద్వారా మహిళలకు అందిస్తున్న సేవలు గురించి వారు వివరాలును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫోర్డ్ అధ్యక్షులు మాట్లాడుతూ తన స్వగ్రామమైన కరికెర గ్రామంలోని పవిత్ర మహిళా గ్రామ సంఘం ప్రతిభ పట్ల కర్నాటకలోని బళ్లారికి చెందిన జె ఎస్ డబ్ల్యూ సంస్థ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి సందర్శనకు రావడం మనందరి అదృష్టమన్నారు.బళ్లారి నుంచి కరికెర గ్రామ మహిళ సంఘం సందర్శనకు విచ్చేసిన జె ఎస్ డబ్ల్యూ సంస్థ వారితో పాటు వారి




బృందంనకు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫోర్డ్ సంస్థ అధ్యక్షులు బదరీష్, ఏరియా కోఆర్డినేటర్ ఎస్ ఆర్ నాగరాజు, ఫోర్డ్ సంస్థ కోఆర్డినేటర్ మహలింగప్ప, జె ఎస్ డబ్ల్యూ కోఆర్డినేటర్ వెంకటేష్, ఏపీఎం తిప్పన్న,మండల సమైక్య అధ్యక్షురాలు, కార్యదర్శి, సిసి రామాంజనేయులు, ఎఫ్ పి ఓ సి సి దేవరాజు, మందలపల్లి సిసి రామాంజనేయులు, హెచ్డీ సీసీ వెంకటేష్,,వీఓఎ రాఘవేంద్ర, ఎఫ్ పి ఓ సిబ్బంది,కెఎన్ పల్లి క్లస్టర్ ఆనిమేటర్లు,వీఓ అధ్యక్షురాలు కరియమ్మ, అంబుజాక్షి,మహిళా సంఘాల సభ్యులు,లీడర్లు, మహిళలు పాల్గొన్నారు.

# తెదేపా ఆధ్వర్యంలో అమరజీవి పొట్టిశ్రీరాములుకి ఘన నివాళి

ధర్మవరం మేజర్ న్యూస్: పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పట్టణ తెదేపా నాయకులు ధర్మవరం పట్టణం కాలేజ్ సర్కిల్లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుజాతి కోసం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం, భాషాప్రయుక్త రాష్ట్రాల కోసం పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడని తెదేపా నాయకులు పొట్టి శ్రీరాములు వీరత్వాన్ని కొనియాడారు.

స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీతో పాటు అమరజీవి పొట్టి శ్రీరాములు అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని, ఉప్పు సత్యాగ్రహం,క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు మహనీయుడు జైలు శిక్ష కూడా అనుభవించాడని తెదేపా నాయకులు పొట్టి శ్రీరాములు గారిని ఉద్దేశించి అన్నారు. ఆయన చూపిన తెగింపు ఆయన చూపిన చొరవ ఈ రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడిందని ఆయన చేసిన



కృషిని తెలుగు జాతి ఎన్నటికీ మరువదని ఈ సందర్భంగా తెదేపా నాయకులు వ్యాఖ్యానించారు. పొట్టి శ్రీరాములు గారు చూపిన బాటలోనే పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం అహర్నిశలు తపన పడుతున్నాడని తెదేపా నాయకులు అన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి..

### – సీపీఐఎంఎల్ రామాంజనేయులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా,రైతుల సమస్యలు పరిష్కారానికి శింగనమల మండల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ నాయకులు తరిమెల రామాంజనేయులు డిమాండ్ చేశారు.తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు,రైతులు ప్రతి సోమవారం ఫిర్యాదులు అందిస్తున్న ఇప్పటి వరకు చాలా ఫిర్యాదులు, సమస్యలు పరిష్కారం కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అన్ని శాఖల అధికారులు తగు చర్యలు తీసుకొని వెను వెంటనే ప్రజా, రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు రైతు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### – వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల డీన్ సరోజినీ దేవి




మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులచే వారం రోజులపాటు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ సమావేశంలో భాగంగా రిటైర్డ్ హెడ్మాస్టర్ నాగరాజు మాట్లాడుతూ,. విద్యార్థి దశ లో శారీరక శ్రమ, సేవా భావం అలవరుచు కోవాలన్నారు. వ్యవసాయ రంగం లో రైతుల శ్రమ తగ్గించడానికి నూతన పద్ధతులను రైతులకు విద్యార్థులు సూచించాలన్నారు. అదేవిధంగా గ్రామభివృద్ధిలో ఎన్. ఎస్. ఎస్ విద్యార్థులు విరివిగా పాల్గొని సమాజ సేవకు కృషి చేయాలని విద్యార్థులకు ఆయన సూచించారు. గ్రామ ప్రజల, రైతుల స్తితి గతులను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి సిద్దం కావాలని ఆయన విద్యార్థులను కోరారు..దత్తతగా తమ గ్రామాన్ని ఎంచుకున్నందుకు ఆయన కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు.. అనంతరం కళాశాల అసోసియేట్ డీన్ డా" బి. సరోజిని దేవి మాట్లాడుతూ, విద్యార్థులు , గ్రామస్తుల తో మంచి సహకారం తో వారం రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొనటం అభినందనీయం అన్నారు.అదేవిధంగా స్థానిక పాఠశాల లో నిర్వహించిన క్విజ్, ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు వారు బహుమతులను అంద చేశారు..వారం రోజులుపాటు జరిగిన కార్యక్రమ వివరాల సమగ్ర సమాచారం, సామాజిక ఆర్థిక సర్వే రిపోర్ట్ వివరాలను కళాశాల ప్రొఫెసర్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డా" జి. మురళీ కృష్ణ సమావేశం లో వివరించారు.అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ సర్పంచ్, ముఖ్య అతిథులకు ముగింపు సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ అంజనమ్మ, ఎన్. ఎస్. ఎస్. ప్రోగాం ఆఫీసర్లు డా" జి. మురళీ కృష్ణ ,డా" బి. మంజుల ,కలాశాల అధ్యాపకులు డా" బి. హరి బాబు, ఎన్. కిషోర్, శ్రీగిరి, రాఘవేంద్ర కశ్యప్, విఘ్నేష్, రమేష్ , విద్యార్థులు పాల్గొన్నారు.